Reg. No. 1118. 315740

విడివత్రిక రెండు అణాలు.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

Editor : S. SAMBHU PRASAD.

Vol 30. Andhra Patrika Madras, Wednesday, 16-6-43 No. 64

ప్రతిష్టంభనను తొలగించాలి

భారతస్థితినిగురించి ఆంగ్లదేశమున ఆదుర్దా

ప్రభుత్వవిధానము

ఫారింగ్టన్ ప్రభువుఖండన

లండన్, జూన్ 15:—

భారతదేశ స్థితిగతులకు ఆదుర్దా ప్రకటించుటకును, వెంటనే ప్రతిష్టంభనము తొలగించి, రాజకీయ ఖైదీలనందరిని విడుదల చేయవలెనని కోరుటకును, జాతీయ ప్రభుత్వము నేర్పరచుటకై వెంటనే భారతదేశ నాయకులతో రాయబారములు సాగింపవలెనని కోరుటకును నేటిరాత్రి ఇండియా లీగు సభ జరిగెను. పార్లమెంటు సభ్యులగు ఎల్విన్ వాడ్డెను, రెజినాల్డు సారెన్సను, జాన్ పార్కరును, ఫారింగ్డన్ ప్రభువులును, కృష్ణ మెనన్, జే. ఎన్. పొట్సు గారలును ఉపన్యసించిరి. లేబర్ పార్టీ సభకు వచ్చిన వారు చాలామంది సభకు హాజరైరి.

ఫారింగ్డన్ ప్రభువు

ఫారింగ్డన్ ప్రభు వానందర్భమున ప్రసంగించుచు నిటులు నుడివిరి.

"ప్రతిష్టంభనము తొలగించుటకు ప్రభుత్వమువా రేమియు చేయవలసినట్లు కనబడుచున్నది. ఒడంబడిక కుదుర్చుటకు అధికార మొంసంగి క్రొత్త రాజప్రతినిధిని భారతదేశము పంపవలెను. భారతదేశాభివృద్ధికి బ్రిటను చాలా చేసియుండవచ్చును. కాని భారతదేశము తిరిగి వేయిరెట్లు సహాయము చేసెను. భారత ప్రభుత్వంవారు అర్డినెన్సుపై అర్డినెన్సు జారీచేయుట చాలా అక్షేపణీయము. భారత కార్మికులస్థితి చాలా దుర్భరముగా నున్నది. మనంచదికి స్వేచ్ఛయుండవలె ననియు, భారతదేశమునకు స్వాతంత్ర్యము చెందగవలెననియు సోషలిస్టులనుగు మనము వాంఛించుచున్నాము"

రెజినాల్డు సారెన్సన్ గారు ముచ్చటించుచు యిట్లు చెప్పెను.

'మొదట యుద్ధములో జయింపవలెనను వినాదను సర్వత్ర మారుమ్రోగుచున్నది విజయు మెంత ముఖ్యమో భారతదేశమునకు స్వాతంత్ర్యమును చేకూర్చుట గూడ అంత ముఖ్యము.'

రాజుగారు ఉత్తరాఫ్రికాకు వెడతారు

లండను, జూన్ 16:—

ఒసింగ్ భవనం నుంచి ఇవాళ ఉదయం ఈ క్రింది ప్రకటన గావించబడినది:—యుద్ధ కార్యదర్శి, విమానకార్యదర్శి వెంటరాగా బ్రిటిషు సార్వభౌముడు ఉత్తరాఫ్రికాలోని ప్రభను, అష్టమదళాలను, బ్రిటిషు విమాన నాకాదళాలను చూచుటకై వెడుతున్నారు. విజయశ్రీని వరించిన అమెరికా, ఫ్రెంచి, బ్రిటిషు సేనలను ఈవిధంగా చూచే భాగ్యాన్ని కాయన సంతోషిస్తున్నారు. ఈనెల్ హోదరు సేనానికి విజయ బిరుదాన్ని స్వయంగా ప్రసాదిస్తారు.

ఇంగ్లండుపై శత్రుదాడి

జూనెలలో 584 చావులు

లండను, జూను 15:—

ఇంగ్లండుపై జర్మనుదాడి ఫలితంగా 584 పౌరులు కనిపించలేదు. వీళ్లంతా చచ్చిపోయారని నమ్ముతున్నారు. గాయపడి ఆసుపత్రులలో నున్నవారు 773. చనిపోయినవారిలో 218 పురుషులు 266 స్త్రీలు 105 గురు 16 ఏండ్లలోపు పిల్లలు. గాయపడినవారిలో 289 పురుషులు 348 స్త్రీలు, 101 గురు పదహారేండ్లలోపువారు ఉన్నారు. జెలరకూరుంత్రివర్గంవా రీప్రకటన చేశారు.

లండనుప్రాంతాన దాడి

గతరాత్రి లండనుప్రాంతాన జరిగిన శత్రుదాడిఫలితంగా 7 గురు చనిపోయారు. మరి కొంతమంది శిథిలగృహాల్లో చిక్కుకుపోయారు. ఆగ్నేయభాగాన ఈస్ట్ ఆంగ్లియాపైన గూడా బాంబులుపడెను. గాని కొలది నష్టమే కలిగెను.

జనరల్ స్మట్సుకు పోటీ

ప్రిటోరియా, జూన్ 15:—

రాబోవు వ. ఆఫ్రికా పార్లమెంటు ఎన్నికలలో యుద్ధప్రతికూలురగు లూడార్ఫు (నేమనలిస్టు) హస్సన్ పతి(ఇండిపెండెంటు) జనరల్ స్మట్సుతో పోటీచేసెదరు.

క్రొత్త రాజప్రతినిధి

నిర్ణయము జరిగినది

బ్రిటిషు మంత్రులలో ఒకరా ?

లండను, జూను 15:—

క్రొత్తరాజప్రతినిధి నిర్ణయింపబడె ననియు, త్వరలో ఆతని పేరు ప్రకటింపబడునననియు డెయిలీమెయిలు రాజకీయ విలేఖరి చెప్పుచున్నాడు.

వైటుహాలు వైఖరి మారదు

క్రొత్తరాజప్రతినిధి నియామకము విషయమై యిచ్చట ఊహాలు చేయుచున్నను, మంత్రివర్గమునుండి ఒకడు ఆ స్థానమునకు నియమింపబడునను నమ్మకము ప్రబలియున్నది. ఆలివర్ లిటెల్టనుగారికి మంచి అవకాశములు కలవని నేడు సూచింపబడెను. రాజప్రతినిధి మారినను, వైటుహాలు కార్యవిధానము యుద్ధానంతరమువరకును మారదని లిటెల్టను పేరు సూచించినవర్గములవారు చెప్పుచున్నారు. బ్రిటిషులేబర్ పార్టీవారు భారత స్వాతంత్ర్యోద్యమము యెడల వాచా అభిమానము లేకపోట తప్ప మరేమియూ చేయరని తలంపబడుచున్నది.

(ప్ర. వి.)

గాలీ-జిరో వివాదం

ప్రతిష్టంభనా పరిష్కార మార్గం ఆలోచించాలి

లండను, జూన్ 15:—

గాలీ, జిరో సేనానుల వివాదం ఇంకా పరిష్కారం కాలేదు. ఇందుకొరకై క్రైస్తవ దాస్య విమోచన కమిటీ మెంబర్లందరూ కలిసి సమావేశము కావలెనని గాలీ పక్షమువారు కోరుచున్నారు. వారెటుగారు మాత్రము అమెరికాలో ఉన్నారు. గనుక హాజరు కాజాలరు. ప్రతిష్టంభనా పరిష్కారమార్గమునుగూర్చి ఆలోచించుటకై యీ కమిటీ సమావేశమగును. మొదట ఏర్పాటు చేయబడిన 7 మెంబర్లుగల కమిటీ సమావేశమగును. వారుగాక జిరోపక్షమువారైన మేయరుగారు, మర్రీవ్లీగారు, ఆబాడీగారు కూడా హాజరవుతారు. గాలీపక్షమువారైన డీటిల్మగారు టిక్స్టేరుగారు ప్లైవరుగారుకూడా హాజరవుతారు. ఈ పెద్దకమిటీ ఉభయపక్షముల వారికి న్యాయము నిర్ణయించగల కమిటీయై యున్నది.

జిరో-గాలీ ప్రతిష్టంభన చారం దినముల నుంచిన్నీ పరిష్కారం కాకుండా ఉన్నది. ఉభయులు సమాధానపడే సూచనలు కన్పించుటలేదు. ఆర్జీస్సులోని పత్రికలు యీ విషయమైన వివరాలు ప్రకటించుటలేదు.

ఫ్రెంచి దాస్యవిమోచన కమిటీ సమావేశం

ఫ్రెంచి దాస్యవిమోచన కమిటీ నేడు సమావేశమైంది. గాలీ సేనాని హాజరుకాలేదు.

శుక్రవారంనాడు ఫ్రెంచి దాస్యవిమోచనోద్యమోత్సవం

ఫ్రెంచి దాస్యవిమోచనోద్యమవార్షికోత్సవమును రాబోవు శుక్రవారంనాడు ఫ్రెంచివారి రాజ్యములన్నింటిలోను ఉన్న ఫ్రెంచిపౌరులు జరుపవలెను. అని ఫ్రెంచి దాస్యవిమోచనకమిటీ నేడు ప్రకటించెను. ఆనాడు 1 నిమిషం అందరూ నిశ్శబ్దంగా ఉండవలెను. యుద్ధారంభంలో ఫ్రాన్సు కొరకై మరణించిన పురుషులు స్త్రీల గౌరవ సంస్మరణార్థంగా ఈ కార్యము వహించవలెను.

గాలీ—జిరో సమావేశం

జనరలు కాస్టూగారియింటివద్ద గాలీ-జిరో సేనానులు నేటి సాయంత్రం సమావేశమైరి ఘట్టరు స్నేహభావంతో మాట్లాడుకొనిరి

పెద్ద కమిటీని బుధవారంగాడు సమావేశపరచుటకు ఉభయులు అంగీకరించిరి. ఉభయులకు సమాధానం కుదురునని పక్షమున ఈ ఫ్రెంచి పరిపాలకవర్గపు కమిటీతో తనకు సంబంధంలేదని గాలీసేనాని జవలిపోవునట.

బ్రిటిషు కార్మికపక్షనాయకత్వం

గ్రీన్‌వుడ్‌గారి విజయం

లండను, జూను 15:—

నేడు జరిగిన కార్మికపక్షసభలో ఆర్థర్ గ్రీన్‌వుడ్ గారు కోశాధిపతిగా నెన్నుకొనబడిరి. ఈ పదవికి హోం సెక్రటరీ హెర్బర్టు మారిసన్ గారు పోటీచేసిరి. గ్రీన్‌వుడ్ గారికి 8 లక్షల 27 వేల వోట్లు యెక్కువ వచ్చెను. తన అభిమానమును ఉపసంహరించుకొని యుండుటచే, హెర్బర్టు మారిసన్ గారు కార్యవర్గసభ్యత్వమును గూడ గోల్పోయిరి.

మంత్రుల చర్యల సమర్థనము

నేడు సభలో బీవరిడ్జి నివేదికపై చర్చ జరిగినప్పుడు క్రొత్తగా నెన్నుకొనబడిన కోశాధిపతి గ్రీన్‌వుడ్ గారు యుద్ధ మంత్రివర్గమునందలి ముగ్గురు కార్మిక సభ్యుల వైఖరిని సమర్థించెను. బీవరిడ్జి నివేదిక విషయమై ప్రభుత్వమువా రవలంబించుచున్న వైఖరికి అసంతృప్తి నెలబుచ్చు సవరణ ఓడిపోయెను. ఇందు విషయమై పార్టీ కార్యవర్గమువారి నివేదిక ఏకగ్రీవముగా వంగీకరింపబడెను.

మాస్కోకు రాయబార వర్గము

సాధ్యమైనంతత్వరలో మాస్కోకు లేబరుపార్టీ రాయబారవర్గము పంపబడునని కార్యవర్గసభ్యులగు ప్రొ॥ హారోల్డ్ లాస్కీ గారు సభవారికి వాగ్దానము గావించిరి. సోవియటుకును బ్రిటనుకును సఖ్యత యేర్ప

స్పెయిను యుద్ధసంఘ సమావేశము

లండను, జూన్, 16:—

స్పెయిను ప్రభుత్వంవారి ప్రధానయుద్ధ సమాలోచకసంఘ సమావేశము నిన్న జనరల్ ఎ సెన్సియో అధ్యక్షతను జరిగెనని ప్యారిస్ రేడియో ప్రకటించెను. కౌన్సెల్ డి ఫెన్సుకమిటీ ప్రత్యేకసభ జూన్ 23 వ తేదీన జరగును.

సవలసిన ఆవశ్యకతను బాస్కీగారు వివరించి, కార్యవర్గమున కొతన్వేషణయున్న అంతత్వరగా సోవియటునాయకులతో ఒడంబడిక కుదురు నవకాశముండునని చెప్పెను.

కార్మికతగాదా విషయమై సభవారి వైఖరి

లేదు యూనియను కాంగ్రెస్‌వారు ట్రేడ్ డిస్ ప్యూట్సు ఆక్టునందలి కొన్ని నిబంధనల నుల్లంఘించుచున్నారు. ఇందు విషయమై నేడు సభవారు తమవైఖరిని నిర్ణయించిరి. అధ్యక్షుడు డిందువిషయమై ప్రకటన గావించుచు, చట్టమును సవరించుటకు జరిగిన ప్రయత్నములను వివరించి, స్థితిగతులు చాలా సునిశితములు నుండుటచే, ప్రతినిధులెట్టి జోక్యము కలిగించుకొన రాదనియు, పార్టీ నాయకులందు సంపూర్ణ విశ్వాసముంచవలెనదనియు తెలిపెను.

మాస్కోకు రాయబార వర్గము

సాధ్యమైనంతత్వరలో మాస్కోకు లేబరుపార్టీ రాయబారవర్గము పంపబడునని కార్యవర్గసభ్యులగు ప్రొ॥ హారోల్డ్ లాస్కీ గారు సభవారికి వాగ్దానము గావించిరి. సోవియటుకును బ్రిటనుకును సఖ్యత యేర్ప

అమెరికా బొగ్గుగనుల సమ్మె

వాషింగ్టను, జూను 15:—

పెన్సిల్వేనియాలోని గనుల యజమానులు అదివరకు రాజీ కుదిరించినారు గాని మళ్లీ రాజీసంభాషణలు భగ్నమైనవనీ, లేబరు బోర్డువారి నిర్ణయానికి కట్టువడియుంటామనీ యజమానులు తెలిపారట.

నేడుదయం 6 గురు మెంబర్లు (కమిటీ మెంబర్లు) సమావేశమై సమాధాన మార్గమును గూర్చి ఆలోచించిరి.

ఈ సమావేశం 3 గంటలసేపు జరిగెను. ఈ కమిటీమీటింగుకు గాలీసేనాని రాలేదు. ఉన్న పైనికాధికారులను బర్తరపుచేయు విషయమై ఏదోవ్యవహారం నేటినేశేగాని కమిటీమీటింగులకు తానురానని, గాలీసేనాని క్రిందటివారం ఉత్తరంవ్రాసినాడు.

గాలీసేనాని జిరోసేనాని సమాధానమునకు రావలెనన్న పట్టుదలతోనే ఉన్నాడు. ఫ్రాన్సులో ప్రజలు యీ వివాదాలుగూర్చి ఏమైనా అనుకుంటారనిన్నీ అమెరికాలోను ఇంగ్లండులోను కూడ అపవాదుల పాలవుతామనిన్నీ గాలీ జిరోసేనానులు భయపడుచున్నారు.

ఐరోపా దండయాత్ర ఈ వారంలోనే

అక్షరాజ్యాల భయాలు

మనులో నీరక్షణ సన్నాహాలు

లండను, జూను 15:—

"మిత్రసేనలు ఈ వారములోగా గొప్ప దండయాత్రసాగించు"నని జర్మనీ ఇటలీలు భయపడుచున్నవి. జర్మనీ ఆధీనమునందున్న ప్యారిసు రేడియోలో నిన్న ఒక ఆక్సిసు సైనిక వ్యాఖ్యాత యిటు చెప్పెను:—

"బ్రిటను అమెరికాలు తామే తమ బలములతో యూరోపుపై దండెత్తెదనని పలుకువచనములు బూటకము లనియు పసలేని బెదరింపు మాటలనియు ఇక తిలచుటకు వీలులేదు. బ్రిటను అమెరికాలు సునతో గొప్ప యుద్ధమునకు తెగబడు సమయము వచ్చినది. యూరోపు యుద్ధము మొట్ట మొదటి ఘట్టములో తమ సైన్యమునకు అధికసంఖ్య యుండునని వారి నమ్మకము. జర్మను సైన్యములో అత్యధికభాగము రషియాలో ఇరికియుండుట చేత తమ సేనల కడ్డము రాజాలదని వారి యుద్దేశము. యూరోపులో జర్మను ఆక్రమిలమను దేశములలో తాము కాలుపెట్టగానే జర్మనులపై దేశీయులు తిరుగుబాటు గావింతురనియు అందువల్ల తమ పని సులభమగుననియు వాటికి ధైర్యము కలదు."

ఇటలీ జాగ్రత్తలు

మిత్రమండలి కార్యక్రమములో ఇటలీని జయించుట ప్రధానాంశమగుటచేత, ఇటలీ ప్రభుత్వము తన ప్రజలను ఎట్టి పరిస్థితులలోను ధైర్యస్థయిర్యములతో మెలగవలెను ఉత్తరువు చేసినది.

ఈ వారంలో సిసిలీ పార్డీనియాలపై దండయాత్ర

ఇటలీకి ఆనుకొనియున్న సిసిలీ సార్డీనియాలపైన మిత్రదిమానదాడులు తీవ్రతరము కావచ్చును. ఈ పాటికే అచ్చట బాంబులు వల్ల చాలా నష్టము కలిగియుండును. అవసరమునకో మిత్రసేనకూడ ఈ దీవులలో దిగి కార్యము మొదలించుకొనును. ఈ వారంలో గొప్ప దండయాత్ర ప్రారంభమగుననుమాటకు సిసిలీలో సార్డీనియా దీవులపై మిత్రసేన విజృంభించునని అర్థమా లేక యూరోపుఖండభాగములగు ఇటలీలోగాని ఫ్రాన్సులోగాని మిత్రసేన దిగునని అర్థమా అను సంగతి త్వరలోనే బయటపడును. సిసిలీ పార్డీనియాలకే అపాయము ఆసన్నమైనట్లు జర్మను అధీనమగు విషీరేడియో వాగ్రచ్చెను. ఈ రెండును యూరోపుఖండమున కతి సమీపమునున్న దీవులు. వీటిని పట్టుకొనగానే యూరోపుఖండములో ఇటలీలో కాలుపెట్టవచ్చును.

సార్డీనియానుండి దక్షిణఫ్రాన్సుపైనకూడ దెబ్బతీయుటకు వీలుకలదు. ఫ్రాన్సులో జర్మను అధికారులు మిత్రసేనల తాకిడిని ఎదుర్కొనుటకు సిద్ధముగా నున్నట్లు ఒక ప్రకటనచేసిరి.

రషియా తూర్పువైపునుండి దండెత్తును

యూరోపుఖండంలో పశ్చిమభాగమున ఏ ఇటలీలోనో ఎచ్చటనో బ్రిటిషు అమెరికన సేనలుదిగి జర్మనీకి అటునైపున యుద్ధము కల్పించిన మరునాడు రషియనులు తూర్పునుండి దండెత్తి జర్మనీపైకి త్రోసికొనిరాగలరనియు, జర్మనీకి రెండువైపులనుండి ఉరిబిగియుననియు లెనిన్గ్రాడు రేడియో తెలిపెను.

మరుదువైపులనుండి దండయాత్ర

యూరోపు పశ్చిమభాగమున, మధ్యధరాసముద్ర పశ్చిమభాగమున గల కోస్తాలో బ్రిటిషు అమెరికనులు సేనలను పెట్టెను. యూరోపు తూర్పుభాగమున, రషియనుసేనలు జర్మనీవారికు పుళోగమనము సాగించును. మధ్యధరాసముద్ర తూర్పుభాగమున, యూరోపు తూర్పుభాగము ఆసియా ఖండముతో కలియుచోట సమీపప్రాచ్యమున సిరియాలో మిత్రసేనల సంరంభము చాలా హెచ్చుగానున్నది.

మిత్రమండలి దండయాత్ర కార్యక్రమం అమోఘము

యూరోపుపై దండెత్తవలసిన క్రమమును మిత్రమండలి ఇద్దరికే తయారుచేసి యుంచినది. దానిలో పెద్దమార్పులు జరుగవలసిన అవసరము కనుపించదు. పాంటిలేరియాలో ఇటాలియను సేనకు, చివ్వరిరోజు పడిన బాంబులధాటి వల్ల, వైర్యసాహసములు చెడిపోయెనని అచ్చటి ఇటాలియను సేనాధికారి వల్ల తెలిసినది. పాంటిలేరియాలో ఎన్ని బాంబులు ఎంతనష్టము కలిగించెనని బాగ్రత్తగా మిత్రసేనలు లెక్కలు వేయుచున్నవి. ఆ లెక్క ప్రకారము సిసిలీ సార్డీనియాలపై బాంబులు వేయగలవు, ఇంతకు తప్ప దండయాత్రకు ఏర్పరచు కొన్న కార్యక్రమమును మార్చుకొనవలసిన ఆవశ్యకత కలదు. ఒకప్రక్కముశ్శోలినీకులను పనికి రాకుండ చేయుటయే, విమానబాంబుల ముఖ్య ప్రయోజనము. పాంటిలేరియా కోస్తాలో 2 ఆడుసుల మందనుకొంక్రీటులో 120 ఫిరంగులు అమర్చబడియుండెను, సిసిలీ సార్డీనియాలలో గాని దక్షిణ ఇటలీలోగాని కోస్తానక్షణలు ఇంతే దిట్టముగా నేవుకొని అక్కడ శత్రువిమానము లెక్కువగా నుండును. జర్మను లెక్కువగా ఇటాలియనులకు సహాయపడెదరు. పాంటిలేరియాకన్న ఇటలీకి చాలా సమీపమగుటచేత సిసిలీ ఇటలీనుండి సహాయులు రాకుండ నివారించుట సులభసాధ్యమైన పనికాదు.

కాని పాంటిలేరియాలో 1½ మైళ్లు కాక సిసిలీ ఎక్కువ విస్తీర్ణము కలది కనుక మిత్రసేనలు ఇష్టమువచ్చినచోట్ల దిగుటకు ఎక్కువ స్వేచ్ఛయుండును.

భారత నాయకులతో సమాధానం

వెంటనే కుదుర్చుకోవాలి

బ్రిటిషు కార్మికపక్ష సమావేశంలో తీర్మానాలు

లండన్, జూను 15:—

బ్రిటిష్ కార్మికపక్షసభలో, గురువారం నాడు భారతదేశము విషయమై రెండు తీర్మానములు ప్రతిపాదింపబడ నున్నవి. భారతదేశమందలి కాంగ్రెసు సంఘముల నిజమైన ప్రతినిధి సంస్థలతో వెంటనే రాయబారములు ప్రారంభింపవలెనని మొదటితీర్మానము కోరుచున్నది.

భారతదేశ స్వాతంత్ర్యము నంగీకరించు ప్రాతిపదికమీదను, భారతప్రధానిత్రింద పని చేయు అన్ని పార్టీలవారి తాత్కాలికజాతీయ ప్రభుత్వ మేర్పరచు ప్రాతిపదిక మీదను భారతజాతీయ నాయకులతో రాయబారములు ప్రారంభించుటకు బ్రిటిషుప్రభుత్వము పూనుకొనవలెను' అని రెండవ తీర్మానము కోరుచున్నది.

ఇండియా విషయమై తమ వైఖరిని పార్టీ కార్యవర్గము వారు గత ఆగస్టులో స్పష్టము చేసియుండిరి. కాంగ్రెసోల్లంఘనమూ భారత స్వాతంత్ర్యోద్యమమునకు గొప్ప ప్రతిబంధకమనియూ కాంగ్రెసోల్లంఘనమును విరమించుచో స్వపరిపాలన మెంసంగుటకు చర్చలు ప్రారంభింప బడుచుని బ్రిటిషు ప్రభుత్వమువారు ప్రకటింపవలెననియు పార్టీ వారు స్పష్టము చేసియుండిరి.

తూర్పుభాగమున, యూరోపు తూర్పుభాగము ఆసియా ఖండముతో కలియుచోట సమీపప్రాచ్యమున సిరియాలో మిత్రసేనల సంరంభము చాలా హెచ్చుగానున్నది.

మిత్రమండలి దండయాత్ర కార్యక్రమం అమోఘము

యూరోపుపై దండెత్తవలసిన క్రమమును మిత్రమండలి ఇద్దరికే తయారుచేసి యుంచినది. దానిలో పెద్దమార్పులు జరుగవలసిన అవసరము కనుపించదు. పాంటిలేరియాలో ఇటాలియను సేనకు, చివ్వరిరోజు పడిన బాంబులధాటి వల్ల, వైర్యసాహసములు చెడిపోయెనని అచ్చటి ఇటాలియను సేనాధికారి వల్ల తెలిసినది. పాంటిలేరియాలో ఎన్ని బాంబులు ఎంతనష్టము కలిగించెనని బాగ్రత్తగా మిత్రసేనలు లెక్కలు వేయుచున్నవి. ఆ లెక్క ప్రకారము సిసిలీ సార్డీనియాలపై బాంబులు వేయగలవు, ఇంతకు తప్ప దండయాత్రకు ఏర్పరచు కొన్న కార్యక్రమమును మార్చుకొనవలసిన ఆవశ్యకత కలదు. ఒకప్రక్కముశ్శోలినీకులను పనికి రాకుండ చేయుటయే, విమానబాంబుల ముఖ్య ప్రయోజనము. పాంటిలేరియా కోస్తాలో 2 ఆడుసుల మందనుకొంక్రీటులో 120 ఫిరంగులు అమర్చబడియుండెను, సిసిలీ సార్డీనియాలలో గాని దక్షిణ ఇటలీలోగాని కోస్తానక్షణలు ఇంతే దిట్టముగా నేవుకొని అక్కడ శత్రువిమానము లెక్కువగా నుండును. జర్మను లెక్కువగా ఇటాలియనులకు సహాయపడెదరు. పాంటిలేరియాకన్న ఇటలీకి చాలా సమీపమగుటచేత సిసిలీ ఇటలీనుండి సహాయులు రాకుండ నివారించుట సులభసాధ్యమైన పనికాదు.

కాని పాంటిలేరియాలో 1½ మైళ్లు కాక సిసిలీ ఎక్కువ విస్తీర్ణము కలది కనుక మిత్రసేనలు ఇష్టమువచ్చినచోట్ల దిగుటకు ఎక్కువ స్వేచ్ఛయుండును.

బాంబే
మ్యూచుయల్
లైఫ్ అష్యూరెన్సు
సొసైటీ, లిమిటెడ్.
(స్థాపితము 1871)

భారతదేశమున అనాదిగానున్న గొప్పమ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.

హెడ్ ఆఫీసు:
బాంబే మ్యూచుయల్ బిల్డింగు,
ఫోర్టు, బొంబాయి.

సరసమైన షరతులపై
ఏజంట్లు కావలెను.

ఈక్రింద అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్.ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్
సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.

గత 71 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది.

THE BOMBAY
MUTUAL LIFE
ASSURANCE SOCIETY,
Ltd.



నోటీసు

విజయనగరం డి॥ ముం॥ కోర్టులో
O.S. 568/1934 E P. 566/1942

ట్రాన్స్ఫరు వాది:—గంటి వెంకట అప్పారావు.

vs

ప్రతివాది:—నాపా వెంకట లక్ష్మీనరసింగరావు.

పైన చెప్పబడిన వ్యాజ్యములో డిక్రీని ట్రాన్స్ఫరు పొందినవాడయిన గంటి వెంకట అప్పారావు, జప్తు కాబడిన జిలానియొక్క విక్రయమునకుగాను మరణించినట్లు న్నాడు. గనుక విక్రయ ప్రకటన యొక్క వరస్తులు నిర్ణయించుటకుగాను 6-7-1948 తేదీ కుదర్చబడినదని యిందువల్ల నీకు తెలియ చేయనమైనది.

ఎం. వి. రమణరావు,
ట్రాన్స్ఫర్ డిక్రీహోల్డరు తరఫు ప్లీడరు.

EDUCATIONAL

బందరు హిందూ కాలేజి స్కూలు,
బ్రాంచీలు
ప్రైవేటు అడ్మిషనులు

హిందూ కాలేజి స్కూలు, బ్రాంచీలు, వేసంగి సెలవుల అంతరము జూన్ 15 వ తారీఖున తెరువబడును. ఇంతవరకు ప్రైవేటుగా చదువుకొని యీ సంవత్సరము స్కూలులో నాలుగు, అయిదు, తరగతుల లోను, ఒకటి, రెండు, మూడు ఫారములలోను చేరదలచిన పిల్లలకు జూన్ 24 వ తేదీనుండి పరీక్ష జరుగును. పరీక్షకు హాజరు కాదలచినవారు రూ. 1/- ప్రవేశరుసుము 24 వ తారీఖులోగా కట్టి పేరు రిజిష్టరు చేయించుకొనవలయును. పరీక్షకు కావలసిన కాగితములు ప్రాథమికరసములు పిల్లలే తెచ్చుకొనవలయును. పరీక్ష ఒక పర్యాయము మాత్రమే యుండును.

వి. రామయ్య, హెడ్ మాష్టరు.

నోటీసు

విజయనగరం డి॥ ముం॥ కోర్టులో
O.S. 568/1934 E P. 566/1942

ట్రాన్స్ఫరు వాది:—గంటి వెంకట అప్పారావు.

vs

ప్రతివాది:—నాపా వెంకట లక్ష్మీనరసింగరావు.

పైన చెప్పబడిన వ్యాజ్యములో డిక్రీని ట్రాన్స్ఫరు పొందినవాడయిన గంటి వెంకట అప్పారావు, జప్తు కాబడిన జిలానియొక్క విక్రయమునకుగాను మరణించినట్లు న్నాడు. గనుక విక్రయ ప్రకటన యొక్క వరస్తులు నిర్ణయించుటకుగాను 6-7-1948 తేదీ కుదర్చబడినదని యిందువల్ల నీకు తెలియ చేయనమైనది.

ఎం. వి. రమణరావు,
ట్రాన్స్ఫర్ డిక్రీహోల్డరు తరఫు ప్లీడరు.

ప్రకటన

మున్సిపల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్
మచిలీపట్టణం

కోర్సు మద్రాసు ప్రభుత్వంవారిచే రికగ్నైజు కాబడినది. ది 1948 జులై మొదటి వారం నుంచి క్లాసులు ప్రారంభింపబడును.

(1) ఎస్. ఎస్. ఎల్. సి. స్టాండర్డుగల విద్యార్థులకు మెకానికల్ ఇంజనీరింగులో 3 సం॥ముల సర్టిఫికెట్టు కోర్సు.

(2) 5 వ తరగతివరకు చదివినవారికి వడ్రంగం, కమ్మరం, కూలికి, ఫిట్టింగు, మెషీన్ పని మొదలైన జీతపనులు—సంవత్సరాలు.

ప్రాస్పెక్టస్‌కు, దరఖాస్తు ఫారాలకు వాలుగణాల స్టాంపులతో, సూపరింటెండెంటు, మునిసిపల్ టెక్నికల్ ఇన్‌స్టిట్యూటు, మచిలీపట్టణానికు వ్రాసుకొనగలరు.

(సం.) పి. ఎస్. వాసుదేవన్,
కమీషనరు.

మా ప్రించి ఆర్టు ఫోటోలు చూచినగాని మీరు ఆధునిక పురుషులు కాలేరు
పల 100 రూ. 20/-లు.
20 రూ. 3/-లు.
పోస్టేజి, ప్యాకింగులకు రు 0-8-0 ల స్టాంపులు పంపిన వాంఛలు సంపబడును.
F-1(2-85)
FEDERAL INDUSTRIES,
P. B. 330, Lahore.

రమణవిలాసిని
దీర్ఘకాలము నట్టిపరచి, బలాతిశయ వృద్ధికరి సంభోగ శక్తులో కృత్రిమ కొందరు పనుకొనుట. రూ. 1/-
[illegible]

తీవర్తెట్

గంటలపంచాంగం

స్వభాను నం॥ జ్యేష్ఠ శు॥ చతుర్థశి
1943 నం॥ జూన్ 17 గురువారం

శు॥ సగము మ 2-20 అగు- ఉ 8-26 వర్జ్యం మ 1-47 ల 3-19 మ.

శు॥ పూర్ణిమ జూన్ 18 శుక్రవారం
పూ॥ ఉ 12-24 జ్యేష్ఠ ఉ 7-27 మూల తె 6-7 వర్జ్యం మ 2-57 ల 4-22 మ.

ఆంధ్రపత్రిక

స్వభాను నం॥ జ్యేష్ఠ శు॥ త్రయోదశి
బుధవారము

ఆహార సమస్య

మదరాసు ప్రభుత్వంవారు డిఫెన్సు నిబంధనల కింద కొత్తగా రెండు ఉత్తరువులను జారీ చేశారు. అందులో మొదటిది ఏ వ్యక్తి గాని నెలకు సరిసజే దానికంటె ఎక్కువ బియ్యమూ, రాగి, చోళ్లు మొదలైన ఆహారధాన్యాలను కూడబెట్టరాదని. రెండవది మదరాసు నగరంలో కుటుంబ జనాభా నిర్ణయానికి సంబంధించినది. జనాభా లెక్కలను తయారు చెయ్యటానికి ఏ. ఆర్. పి. శాఖవారిని నియోగించగా, వారు సేకరించిన లెక్కలకూ 1941 సంవత్సరపు జనాభా అంకెలకూ విశేషమైన తేడా కనుపించటంచేత ప్రభుత్వంవారి యీరు శాస్త్రీయమైన విచారణశాఖను నియమించబోతున్నారు. ఈ విచారణ శాఖవారు ఒక్కొక్క కుటుంబంలో ఎందరున్నారు అనే వివరమే కాకుండా ఒక్కొక్కరివద్ద ఆహారసామగ్రి ఎంతెంత నిలవవున్నది కూడా విచారణ చేస్తారు. ఈ విచారణలో వాస్తవమైన సమాచారం తెలియచెయ్యకపోయినా, నిజంకాదని తెలిసినదానిని అధికారులకు అందజేసినా అట్టి వారు డిఫెన్సు నిబంధనలకింద శిక్షార్హులుగ నిర్ణయించబడతారు. చెన్నపట్టణంలో ఎప్పుడైనా రేషనింగు ప్రవేశపెట్టవలసివస్తే అందుకుగాను ముందుగా జాగ్రత్తపడేందుకే ఈ వుత్తరువులు రెండూ వుద్దేశించబడినట్టు ప్రభుత్వంవారు ప్రకటించారు. ఇనప్పటికీ, ఈ వుత్తరువు ననుసరించి విచారణ జరిపినంతమాత్రాన ఫలానాచోట, ఫలానా అప్పుడు ప్రభుత్వంవారు రేషనింగు అమలు జరపవలెనన్న నిర్బంధం ఏమీ లేదని ప్రభుత్వంవారు స్పష్టంచేశారు. చేసే ప్రయత్నం యావత్తూ రేషనింగు ప్రవేశపెట్టేందుకు; చెప్పేమాట లన్నీ రేషనింగు అమలు జరపవలసిన అవసరంలేదని. రేషనింగు ఎంతవరకు అవసరమో, కాదో, అవసరమైనా సాధ్యమో కాదో, రేషనింగువల్ల లాభ మెంతో నష్ట మెంతో ప్రభుత్వంవారి రింతవరకూ తమకు తామే నిర్ణయించుకో లేకున్నారని ఇందువల్ల స్పష్ట మవుతూ వున్నది. మదరాసు నగరంలో కుటుంబ జనాభాను నిర్ణయించటానికి ఏ. ఆర్. పి. శాఖవారు చేసిన ప్రయత్నం విఫలమైంది. ఇప్పుడు ప్రకటించిన ఈ కొత్త ఉత్తరువులు సమలు జరిగే విషయంలో కూడా ప్రజల సహకారం అవసరమని ప్రభుత్వం సూచిస్తున్నారు. రేషనింగు ప్రవేశపెట్టబడితే ఇంతకంటె ఎన్నో రెట్లు అధికంగా ప్రజల సహకార సాన్నిహితులు కావలసివుంటుంది. అలాంటి సహకారం లభిస్తుందన్న నమ్మకం లేకపోవటంచేతనే ఈ విషయమై అధ్వయిజులు ప్రభుత్వంవారి రింతగా తటపటాయిస్తున్నారు.

రాజకీయంగా ఎలాంటి వక్ర మార్గాన్ని అనుసరించారో, ఆహార విషయంలోకూడా అధికారులు అలాంటి తప్పుతోవలనే పోక్కారు. ఆదినుంచీ ప్రజావసరాలే ప్రధానంగా యెంచి ఆహారసమస్యలను పరిష్కరించటానికి ప్రయత్నించినట్లయితే ఇప్పుడీ అగచాట్లు సంభవించేవే కావు. రేషనింగు అవసరమా, అనవసరమా అన్న సమస్యే వుదయించక పోయ్యేది. తిన్నంతతిని, ఇతరులకు పెట్టటానికూడా చాలిన పంటపండే మన దేశానికి ఆహారధాన్యాల కరువెందుకు రావాలి?

బెజవాడలో ఆహారసమస్యను గురించి వుపన్యసిస్తూ శాసన సభ్యులైన ఆలీబేగ్ సాహేబుగారు రాడిన మాటలనే మేమిందుకు సమాధానంగా వుదహరిస్తున్నాము. ఆలీబేగ్‌గారన్నమాటలివి:

"మన దేశంలో పండిన పంట మన దేశానికి సరిపోదని చెప్పటం సరికాదు. నేను వుత్తర హిందూస్థానంలో చాలా మంది వర్తకులతో మాట్లాడి వచ్చాను. మన దేశానికి చాలటమే గాక, ఇతర దేశాలకు ఎగుమతిచేయ గలిగినంత గోధుమ పంట పండుతున్నదనీ, యుద్ధం నిమిత్తం ప్రభుత్వంవారు నాలుగు సంవత్సరాలకు కావలసిన ఆహార పదార్థాలను నిల్వచేయటంవల్లనూ, వీటిని ఇరాన్, ఇరాక్ మొదలైన దేశాలకూ, మనకు హక్కులు నిరాకరించే సిలోన్, దక్షిణాఫ్రికాలకూ వీటిని ఎగుమతి చేయటం వల్లనూ ఈ చిక్కు తేర్పడుతున్నదని వారంతా నాకు చెప్పారు."

దేశీయుల అవసరాలను గమనించకుండా ఇతర దేశాలకు ఆహార వస్తువులను ఎగుమతి చేసిన సంగతిని ప్రభుత్వంవారు కాదన గలరా? ప్రజల అక్కరలను పాటించకుండా మిలిటరీ సరఫరాల నిమిత్తమై ప్రభుత్వంవారి రేవెలకు బడితే ఆ వెలకు వస్తువులను కొనటంచేత వెలలు అత్యధికంగా పెరిగిపోయిన వని ఆంగ్లో-హైందవ పత్రిక 'మెయిలు' కూడా అంగీకరిస్తున్నది.

పరదేశాలకు ఎగుమతులు కట్టివేసి, రవాణాసౌకర్యాలను వృద్ధిచేసి పట్లయితే గతవారం మదరాసులో బియ్యపుకరువు ఏర్పడవలసిన అవసర మెక్కడుందీ? కావలసినదానికంటె ఎక్కువ కొని ప్రజలు నిలవ చేసుకుంటున్నారన్న అధికారుల వాదం ఎంతటి నిరాధారమో ఇది నరకే మేము రుజువు చేశాము కాగా, ఇక మధ్య దళారిదారులు హెచ్చులాభాల నిమిత్తం సరుకు నిలవచేయకుండా చూడటం అవసరమే నని అంగీకరిస్తున్నాము. పండిన పంటను పరదేశాలకు పోనీకుండాజేసి, నష్టాయిలను క్రమంగా కంట్రోలు జేసి, ఎప్పటికప్పుడు సరుకు సక్రమంగా విడుదలయ్యేట్లు చూసినపక్షంలో ఈ కరువే లేకపోయ్యేది. ఈ రేషనింగు తంటాయే లేకుండా పోవును. కాని, ప్రభుత్వం మొదటి నుంచీ పప్పులో కాలు వేస్తూ వచ్చింది. ప్రజల అక్కరలను వుపేక్షించింది. ప్రజాప్రతినిధుల అభిప్రాయాలను తృణీకరించింది. తీరా, మించి వచ్చేసరికి కాళ్లుచేతులు వేలాడేసి, కండ్లుతేలగిలేసి, నిస్సహాయతను ప్రదర్శిస్తున్నది. ప్రజలతో ఏ విధమైన సంబంధమూ లేక, ప్రజాభిప్రాయానికి అన్నివిషయాల్లోనూ భిన్నంగా ప్రవర్తించే ప్రభుత్వ పరిపాలనయొక్క ఫలితం ఇలాగాక మరొకలా ఎలావుంటుంది? కాబట్టి ఇందుకు ఆశ్చర్యపడవలసిన పనేమీ లేదు. ప్రభుత్వంవారు ఎన్ని వుత్తరువులు కొత్తగా సృష్టించినప్పటికీ, ప్రజానుకూలంగా ఈ సమస్యలు పరిష్కారం కావలెనంటేనూ, ప్రజల సహకారం ప్రభుత్వానికి అమరవలెనంటేనూ ప్రభుత్వవిధానమూ, ప్రభుత్వవైఖరీ, అధికారమనస్తత్వం ఇవి యావత్తూ పూర్తిగా మారాలి. న్యాయమైన, శాస్త్రీయమైన ప్రజాప్రభుత్వానికిబదులు, అడ్డయిజరుతే అధికారం చలాయించే టంతటి వరకూ అట్టి అవకాశం కనుపించదు.

కాంగ్రెస్ నాయకులను వెంటనే విడచిపెయాలి

భారత సేవాసంఘమువారి తీర్మానము

మంత్రివర్గనిర్మాణ ప్రయత్నమునకు అసమ్మతి

పూనా, జూన్ 15:—

నిన్న భారతసేవాసంఘ కార్యవర్గము వారు ఈ క్రింది తీర్మానములు గానించిరి:—

నాయకులను విడుదలచేయవలెను

ప్రతిష్టంభనమును తొలగించుటకై నాయకులు మహాత్ముని కలిసికొనుటకు ప్రభుత్వమువారు అనుమతి నిరాకరించుటవల్ల యేర్పడిన పరిణామములు సభవారికి చాలా ఆగ్రహ కలిగించినవి. కాంగ్రెస్ వారు ఆగస్టు తీర్మానమును ఉపసంహరించుకొనవలసినదో ప్రభుత్వవైఖరి మారునని కాంగ్రెస్ నాయకులు ఆరెస్టుకాగానే ఇండియా మంత్రి ఎమెరీగారు కామన్సుసభలో ప్రకటించియుండిరి. కాంగ్రెసువారు తమ తీర్మానమును ఉపసంహరించుకొనవలసినదో ఒంటరులతోను, ఇతర పార్టీల నాయకులతోను సంప్రదించు టవసరము. ఇట్టి అవకాశమును ప్రభుత్వమువారొసంగకపోవుటచేత కాంగ్రెసువాదులలో చాలామంది వ్యక్తులు తమ వైఖరి మార్చుకొనుటకు అనుకూలముగా నుండినను, సమగ్రగా నిర్ణయముచేయ వీలుకాకున్నది. ఇట్టి ప్రయత్నమునకు ప్రభుత్వమువారు అడ్డుతగులుట చాలా ఆక్షేపణీయము. ఈ వైఖరిని సభవారు తీవ్రముగా ఖండించుచున్నారు. ఇందువల్ల దేశములో అసంతృప్తి చాలా హెచ్చును. జాతీయప్రభుత్వస్థాపనకు ఆటంకము కలుగును. యుద్ధప్రయత్నములకు తీరని ఆటంకము కలుగును. దేశములో స్థితిగతులు పాటవకు వచ్చుటచేత, కాంగ్రెసునాయకులను వదలుచో శాంతికి భంగము కలుగదు. కనుక వెంటనే పరతులేమియు లేకుండ కాంగ్రెసునాయకులను విడుదల చేయవలెనని సభవారు కోరుచున్నారు.

మంత్రివర్గనిర్మాణప్రయత్నము

(2) 93 సెక్షను అమలులో నున్న కొన్ని రాష్ట్రములలో మెజారిటీ లేనిపార్టీలతో కూడిన మంత్రివర్గము యేర్పరుచు ప్రయత్నములను సభవారు తీవ్రముగా నిరసించుచున్నారు. గవర్నర్లసహాయ మున్నప్పుడే యివి యేర్పడగలవు. కాంగ్రెసు వారులు వెరసాలలలో నున్నప్పుడే యివి అమలులో నుండగలవు. మంత్రులు కేవలము అనధికారసలహాదారులుగా నుందురు. ఇట్టి మంత్రివర్గముల నేర్పరుచుటవల్ల రాష్ట్రములలో నిజమైన ప్రజాప్రతినిధి ప్రభుత్వమున్నదను దురభిప్రాయము యితర దేశప్రజలకు కలుగును. ఆ యా రాష్ట్రములలో ఎన్నికలు జరిపి, నియోజకవర్గమువారి నిర్ణయము ననుసరించి మంత్రివర్గములనేర్పరుచుటకు తేర్పడు 93 సెక్షనుక్రింద జరుగుచున్న పరిపాలనము వంతము చేయుటకు మార్గము.

వార్తాపరిశీలనము

(3) శత్రువులకు ప్రయోజనకరమగు వార్తలు తెలియకుండ చేయుటకును, అల్లరులు జరుగకుండ చేయుటకును ప్రభుత్వమువారు వార్తా పరిశీలనమునకై నిబంధనలు గానించిరి. కాని ఈ ఉద్దేశ్యములకు భిన్నముగా జరుగుచున్నది. ఈ నిబంధనలను ప్రభుత్వమువారు దుర్వినియోగము చేయుచున్నారు. ప్రభుత్వమువారికి రుచింపని వార్తలను త్రొక్కిపట్టుటకు వా రీనిబంధనల నుపయోగించుచున్నారు.

బూయిఫిషర్ వ్యాసములపైనను, ఉపన్యాసములపైనను నియమములు విధించుటకు ఈ నిబంధన లుపయోగింపబడినవి. బూయిఫిషర్ వ్యాసములలో ఆక్షేపణీయమైనదేమియు లేదు. శత్రువులకు ప్రయోజనకరమైనదిగాని, శాంతికి భంగకరమైనదిగాని వానిలో లేదు. ప్రభుత్వవైఖరిని తీవ్రముగా విమర్శించుచున్నందువల్ల ఈ నిషేధములు విధింపబడెను. వార్తాపరిశీలన నిబంధనలను యెట్లు దురుపయోగపరుచుచున్నారో బిషర్ వ్యాసములపై నియమములు విధించుటవల్ల స్పష్టమగును. కనుక వార్తాపరిశీలన నిబంధనలను పరిశీలించవలెను. దేశములో శాంతియేర్పడియున్న ఈ సమయమున ఈ నిబంధన లవసరము లేదు.

సహకారం ప్రభుత్వానికి అమరవలెనంటేనూ ప్రభుత్వవిధానమూ, ప్రభుత్వవైఖరీ, అధికారమనస్తత్వం ఇవి యావత్తూ పూర్తిగా మారాలి. న్యాయమైన, శాస్త్రీయమైన ప్రజాప్రభుత్వానికిబదులు, అడ్డయిజరుతే అధికారం చలాయించే టంతటి వరకూ అట్టి అవకాశం కనుపించదు.

మదరాసులోకూడా మిశ్రమమంత్రివర్గం

ప్రయత్నాలు ఫలోన్ముఖ మవుతున్నాయి

మదరాసు, జూన్ 15:—

మదరాసురాష్ట్రంలోకూడా మిశ్రమ మంత్రివర్గమును యేర్పరచడంకోసం భారత హిందూమహాసభ ఉపాధ్యక్షుడు డా॥ పి వరదరాజులునాయుడుగారు మొట్టమొదట ప్రయత్నమును ప్రారంభించారు. నాయుడుగారి రిదివర కొకసారి గవర్నరుగారితో దీనినిగురించి మాట్లాడారు. దీనినిగురించి గవర్నరుగారు రిస్వదు ఆలోచిస్తున్నారని తెలిసింది.

మద్రాసుశాసనసభలో అన్నిపార్టీలప్రతినిధులున్న భారత హిందూమహాసభప్రతినిధులున్నూ కూడా మంత్రివర్గంలో వుండవలనని నాయుడుగారు కోరుతున్నారు. నాయుడుగారి రిప్పుడు వినిగపార్టీలనాయకులతో దీనిని గురించి మాట్లాడు తున్నారు. నాయుడుగారు త్వరలోనే మళ్లీ గవర్నరుగారితో మాట్లాడుతారు.

ఈ రాష్ట్రంలో ఆహారపదార్థాలసమస్య రోజురోజుకు చాలా అధికమైన ఆందోళనమును కలిగిస్తూవుండడంవల్ల అతి శీఘ్రంగానే మిశ్రమమంత్రివర్గం యేర్పడవలెనని నాయుడుగారు కోరుతున్నారు.

మదరాసు అసెంబ్లీలో 215 మంది సభ్యులున్నారు. వీరిలో కాంగ్రెసుపార్టీకి చేరినవారు 80 మంది జయిళ్లలో వున్నారు. మరియు 35 స్థానాలు ఖాళీగా వున్నాయి. ప్రతికూలపక్షములో జస్టిసు ముస్లిములీగు యూరోపియను మొదలైన పార్టీలవారు చేరి వున్నారు. ప్రతికూల పక్షమువారు మొత్తం 70 మంది వున్నారు.

కొత్త మంత్రివర్గమును బలపరుస్తామని కాంగ్రెసు సభ్యులలో 85 మంది వాగ్దానము చేశారు. మొత్తము 215 మందిలోను అత్యధిక సంఖ్యాకులు మంత్రివర్గమును బలపరస్తారన్న నమ్మకము నాయుడుగారికి కలిగింది. మంత్రివర్గమును యేర్పరచవలసిందని ప్రతికూల పక్షనాయకుని కోరవలసిందని నాయుడుగారు గవర్నరుగారితో చెప్పారనికూడా తెలిసింది. (యు. ప్రె.)

డిటెన్యూల అలవెన్సులు

మదరాసు, జూన్ 16:—

ఈ రాష్ట్రమునందు ఇండియా రక్షణ నిబంధనల ప్రకారం నిర్బంధమునందుంచబడినవారిలో సుమారు 185 మంది కుటుంబాలకు రూ. 5 నుండి 150 వరకు అలవెన్సులు యివ్వబడినవి. సుమారు 120 మందికి నిరాకరించబడినవి.

కె. చెల్లంపిళ్లై, కె. సంగముత్తు, డి ఆర్. సురుస్వామిగార్లు వేలూరు జయిలు నుండి పెరోలుపై విడుదల చేయబడిరి.

మాంబళంలో మాంసం మార్కెటు

కార్పొరేషనువారు మాంబళం పాండిబజారులో మాంసవిక్రయశాల నిర్మించరాదని చుట్టుపట్లవారు కొందరు చెప్పిన దరఖాస్తును న్యాయాధీశులు నిన్న విచారణకు తీసుకొనిరి. సూర్యనారాయణయ్యగారు ఇది సిటీసివిల్‌కోర్టు విచారించవలసిందిగాని హైకోర్టువారు నిర్ణయమిచ్చేసమస్య ఏమీ లేదన్నారు. ఇదివరలో న్యాయాధిపతులిద్దరుగా రీవిషయంలో ఒక నిర్ణయమిచ్చివున్నారనీ ఆ కాగితాలుకోసుంబత్తురులో ఉన్నాయనీ దరఖాస్తుదారుతరపు న్యాయవాది తెలపగా ఆ కాగితాలు వచ్చేవారంలోపున తెప్పించటానికి న్యాయమూర్తి ఉత్తర్వునిస్తూ తమ ఉత్తర్వు నిచ్చేదాకా కార్పొరేషనువారు మార్కెటునిర్మాణం ఆపివెయ్యాలని తెలిపారు.

పంబలేరు నదికి క్రొత్త కాల్వ

సస్యాభివృద్ధి కార్యక్రమము నడుపుచుంటి మదరాసు ప్రభుత్వమువారు నెల్లూరుజిల్లాలో గూడూరుతాలూకాయందు పంబలేరునదిపై రిగ్యులేటరు కట్టుటకు రూ 45,000 మంజూరు చేసిరి. ఈ నది నుండి ఒక కాల్వ త్రవ్వించి పి. యస్. టి. రోడునకు, అటనుండి తిప్పకుంటపాలెం చెరువునకు కలుపుదురు.

కలపధరలు

దక్షిణ జిల్లాలలో కలప అసంచర్భపు అధికరేట్లకు కొంటున్నారని ప్రభుత్వమువారికి తెలిసింది. అవసరమని తోచినచో ప్రభుత్వమువారు యీ దిగువ జిల్లాలలో కలప ఎవరివద్దనున్నా సరే వారు కొన్న ధరకు కొద్దిగ న్యాయమగు లాభం యిచ్చి తీసుకుంటారు:— కోయంబతూరు, నీలం, ఉ. ఆర్కాటు, ద. ఆర్కాటు, చెంగల్పట్టు, తంజావూరు, తిరుచునాపల్లి, మధుర, రామ్నాడు, టిన్నవెల్లి, మదరాసునగరం. షెడ్యూలు ధరలకు మించి యివ్వరు. ఆ ధరలు కలక్టరాఫీసునందు, జిల్లా ఫారస్టుఆఫీసులందు, రేంజరు ఆఫీసులందు ప్రకటించబడినవి.

కోవున అంతకన్న యెక్కువధర లిచ్చి కొనుచున్నట్లు ప్రభుత్వంవారు ఆ కలప తీసుకున్నపుడు నష్టపోతారని హెచ్చరించుచు ప్రభుత్వంవారు ప్రకటించిరి.

మదరాసులో రేషను ఏర్పాటు

శాసనాలు

మదరాసు ప్రభుత్వంవారి ప్రకటన

మదరాసు, జూన్ 16:—

బియ్యం రేషనింగు పద్ధతి అమలు జరుపునపు డుపయోగపడుటకై ప్రత్యేకంగా జనాభా లెక్కలు మదరాసు నగరంలో తీసుకొనబడునని మదరాసు ప్రభుత్వంవారు గానించిన ప్రకటన నిన్న ఈ పత్రికలో ప్రకటించియుంటిమి. దానిగూర్చి ఇండియా రక్షణ నిబంధనల ప్రకారం ఈ దిగువ 2 శాసనములను ప్రభుత్వంవారు ప్రకటించిరి. అవి వెంటనే అమలునకు వచ్చును.

1. మదరాసు రేషనింగు (ప్రిపరేటరీ పనుల) ఆర్డరు 1943. ఇందులకు నెంబరులు వేయుటకు నంబరింగు ఆఫీసరులును, పరిమాణ సమాచారం తెచ్చుటకు విచారణోద్యోగులును నియమింపబడుదురు. నెంబరులు వెయినవారు శిక్షార్హులగుదురు. సమాచారం తెలుసుకొనవచ్చిన ఉద్యోగులకు సరియైన సమాచారం చెప్పి తీరాలి. వ్రాతపూలంగా జబాబులు యిచ్చి విచారణోద్యోగి కోరినచో సంతకంకూడ చేయాలి. అట్లా చేయకపోవుట నేరమును శిక్షార్హమును అగును. తెలిసి తప్పుసమాచారం తెలుపువారును, విచారణోద్యోగులకు ఆటంకాలు కలిగించేవారును 117-120 నిబంధనల ప్రకారం శిక్షార్హులగుదురు.

2. మదరాసు అత్యవసరవస్తువుల నిల్వ నిరోధశాసనం—అత్యవసరమగు వస్తువులను నిల్వయుంచుకొనుట దీనిప్రకారం నేరమగును. ప్రస్తుతానికి అవేవనగ బియ్యం, చోళ్లు, కంబులు, రాగులు తనయింటిలో లేక తన ఆశ్రితులకు నెలరోజులవరకు సరిపోవు సరకునకు మించి ఎవ్వరును లైసెన్సు లేనిది దాచియుంచరాదు. ఇప్పుడే నెలకు మించిన సరకుగలవారు అది నెలపరిమితి తప్పువరకు తిరిగి నేరకింపరాదు.

ఈ వుత్తరువులు అమలుజరుపుటయందు ప్రజలుతోడ్పడెదరని ప్రభుత్వం వారాశించుచున్నారు.

ముంగూరి ప్రత్తిపంట నిషేధం

దానికిబదులు ధాన్యాలు పండించాలి

మదరాసు ప్రభుత్వంవారు రుట్లు ప్రకటించిరి:—

నిరుడు పండినపంటను మించి ప్రత్తిపంట యీ దేశంలో పండుట దేశానికిగాని ప్రత్తి పండించు రయితులకుగాని శ్రేయస్కరం కాదని ఇండియా ప్రభుత్వంవారు తలంచుచున్నారు. దత్తమండలాలలో ముంగారి ప్రత్తిపంట తగ్గించి, ఆ జాగాలో ధాన్యాలు పండించుట మంచిదని ప్రభుత్వంవారు కొంతకాలమునుండి తలంచుచుండిరి. నిరుడు వర్షాలు అననుకూలంగా నుండుట, రవాణాకు బండి లేకుండుట, గరలు పెరుగుట యివన్నియూ దృష్టికి యీ జిల్లాలలో తగ్గినధాన్యం పూర్తి చేయుటకై వీలయినంత ఆహార పంటలు ఎక్కువ చేయవలసిన అవసరం ఏర్పడింది.

ప్రభుత్వంవారు రిజెన్యూబోర్డు తోను, వ్యవసాయ డైరక్టరుని సంప్రదించి బట్టారి అనంతపూడు కడప కర్నూలుజిల్లాలందు ముంగారిప్రత్తిని పొలమంతా పండించరాదనియు, యితర ఆహారధాన్యములతో కలిపి రెండువరుసల ధాన్యానికి ఒక ప్రత్తి మొక్కల వరుసకు మించిగాని నాటి పండించరాదనియు ఉత్తరువుచేసిరి.

ప్రభుత్వోద్యోగుల కరువు అలవెన్సులు

ఇండియా ప్రభుత్వంవారి నిర్ణయమును ననుసరించి మదరాసు ప్రభుత్వంవారుగూడ తమ ఉద్యోగుల డియరునెసు అలవెన్సును వృద్ధిచేయుటకు ఆలోచించుచున్నారు. వివరములు రెండు మూడు రోజులలో ప్రకటింపబడగలవు.

కార్మికజీవితవ్యయం

మదరాసు నగరంలో కార్మికుల జీవితవ్యయం సూచన సంఖ్య జూను 12 వ తేదీతో అంతమయ్యేవారమునందు 179 గలదు. అంతకుముందువారం కన్న 2 పాయింట్లు యెక్కువ. కాయగూరలు, మాంసం, చేపల ధర పెరిగింది.

శ్రీ తట్టా రాఘవాచార్యులుగారు

శ్రీ తట్టా రాఘవాచార్యులుగారు ఆలీపురం జయిలునుండి విడుదలగాబడి మూడు రోజులక్రితం మద్రాసువచ్చారు. వీరు చాలా చిక్కినట్లు కనిపిస్తున్నారు. అయినా ఉత్సాహంగా ఉన్నారు.

అదాయపుపన్ను

కలకత్తా, జూన్ 15:—

ఇంతవరకూ పాలుకు రూ 500 లోపం వచ్చేవాళ్లు ఇన్‌కంటాక్సు ఆఫీసరు కురిటర్నులు పంపుకోవలసివచ్చేది. ఇకముందు రూ 1200 వచ్చేవాళ్లు పైకం పంపుకోవాలని ఒకవివరణ తేవటానికి సెంట్రల్ రెవిన్యూబోర్డువారు నిర్ణయించారు. వాణిజ్యసంఘాలవారి అభిప్రాయాన్ని ప్రభుత్వం తెలుసుకుంటున్నారు.

బెంగాలులో ముస్లిం మజిలిను అనే క్రొత్త ముస్లింపార్టీ

అధ్యక్షుని ప్రకటన

కలకత్తా, జూను 15:—

బెంగాలులో ముస్లిం మజిలిను అనే పేరుతో కొత్తగా యేర్పరచబడిన ముస్లిముల పార్టీవారి ఆశయాలను స్పష్టపరుస్తూ యీపార్టీ అధ్యక్షుడును, బెంగాలు కౌన్సిలు సభ్యుడున్ను అయిన ఖాజాబహదూరు షేకు మహమ్మదు జానుగారీ నెల 12 వ తేదీని ఈ రీతిగా వక్రప్రకటన చేశారు.

జిన్నాగారి తలాయింపు

ఇండియాలో ముస్లిములకు స్వయంనిర్ణయాధికారం వుండాలని జిన్నాగారంటున్నారేగాని స్వయంనిర్ణయాధికారం అంటే యేమిటో జిన్నాగారు స్పష్టంగా చెప్పి వుండలేదు. దానిని గురించి కాంగ్రెసు నాయకులతో చర్చించవలసిందని రెండేళ్లనుంచి జిన్నాగారిని కోరుతూ వున్నప్పటికి జిన్నాగారు యెప్పటికప్పుడు యేదో వకసాకు చెప్పి తలాయించుకొని పోతున్నారేనని కాంగ్రెసు నాయకులతో మాటలాడడానికి అంగీకరించడం లేదు. అందువల్ల జిన్నాగారి నిస్కాపట్యమును గురించి ముస్లింలీగుపార్టీ వారిలోనే చాలా మందికి సంశయాలు కలిగాయి. తనతో చర్చించకుండానే తన ముద్దుబిడ్డయైన పాకిస్తాను కుమారిని కాంగ్రెసు వారుకూడా ముద్దెట్టుకోవాలని యీబేల జిన్నాగారు చెప్పారు. అంటే కాంగ్రెసువారు యెట్టి షరతులను కోరకుండా జిన్నాగారికి పూర్తిగా లొంగిపోవాలన్న మాటే. ఇండియాకు సంపూర్ణస్వాతంత్ర్యం లభించవలెనని జిన్నాగారు కోరడంలేదు. సరిగదా ముస్లిములకు పాకిస్తాను లభించవలెననికూడా జిన్నాగారి కోరడంలేదు. ఇండియాకు స్వాతంత్ర్యం రాకపోతే జాన్ దేవు. ముస్లింలకు పాకిస్తాను రాకపోతే జాన్‌దూర్. నా పంథం నెగ్గితీరాలి. నా అధికారం నిశ్చయం కావుండి తీరాలి అని జిన్నాగారు మొండిపట్టు పట్టి కూర్చున్నారన్న అభిప్రాయం యిప్పుడు జిన్నాగారు రిలిజస్టెంటులలో ముఖ్యులైన వారికి కూడా కలిగింది. జిన్నాగారు దోబూచిఆట ఆడుతున్నారన్న విషయమును దేశంలో ముస్లిము సామాన్యప్రజల కందరికిన్నీ స్పష్టంగా తెలియజేయడానికే యిప్పుడు ముస్లిం మజిలిను అనే పేరుతో యీ కొత్త మహమ్మదు పార్టీ యేర్పరచబడెను అని జానుగారు యీ ప్రకటనలో వ్రాశారు.

ఈ పార్టీవారికి మూడు ముఖ్యోద్దేశాలు వున్నాయి. దేశంలో నున్న ఇతర పార్టీలవారితో కలసి రాజకీయ అవస్థితిని వెంటనే తొలగించడం తమ ప్రధాన కర్తవ్యం అని వీరు నమ్ముకున్నారు.

ఆయా సంఘాల మతసిద్ధాంతముల ననుసరించి ప్రతిసంఘంవారికిన్ని అన్నిరాష్ట్రాలలోను రాజకీయంగాను, విజ్ఞానసంబంధంగాను సమగ్రమైన అభివృద్ధి కలిగినిమిత్తం భారతదేశాకితటికిన్ని రాజకీయంగాను ఆర్థికంగాను సంపూర్ణస్వాతంత్ర్యం వెంటనే లభించవలెను.

దేశంలో అన్నిరాష్ట్రాలలోను అన్నివిషయంలోను సమానమైన అభివృద్ధి కలిగే నిమిత్తం అన్నిరాష్ట్రాల ప్రతినిధులున్ను యేకీభవించి ఫెడరలు యూనియనుకు కొన్ని అధికారాల నిస్తారు. ఈ అధికారులకు లోబడి ప్రతిరాష్ట్రానికిన్ని ముస్లిముల జనసంఖ్య మిక్కిలి హెచ్చుగావున్న రాష్ట్రాలకున్నుకూడా సంపూర్ణస్వాతంత్ర్యం వుండవలెను.

(2) ఇండియాలో ముస్లిముల జనసంఖ్యనుబట్టి మాత్రమే కాకుండా వారి ప్రత్యేక స్థానమును బట్టిన్ని వారి ప్రాముఖ్యతను బట్టిన్నికూడా వక పురుషుడనుని అనదగిన ఇండియాలోని ముస్లిములందరికిన్ని రక్షణలు ఏర

బందరు మినర్వా హాలులో
బాంబే టాకీస్‌వారి
"బసంత్"
18-6-43 నుండి నుర్దులకులిచే 3-వ వారం.
అశేషజనం చూచి ఆనందిస్తున్నారు.
ఇంకా ఎంతమందో చూడాలని
తహతహలాడుతున్నారు.
'బసంత్' నిజంగా వసంతోత్సవం.

ఉచితము
బంగారం ప్రియంకావటంవల్ల లాహోరు ఫ్యాన్సీ న్యూనోట్లు వర్తకులు, తమచే తయారుచేయబడిన ఫ్యాన్సీ న్యూనోట్లు ఆభరణాలను తయారుచేసే ప్రజల కోరికకు యీడేర్చిరి. అందుకని ప్రతి సామాన్యమనిషి వివాహాది శుభకార్యాలకు అసలు బంగారంతో అన్నివిధాలా కూడ తులతూగు యీ ఆభరణాలను ధరించి, ఆడంబరంగా నుండవచ్చును. నెలకు రు. 50 మొదలు రు. 200 వైన, ప్రతిపట్టణంలోను ఏజెంట్లు కావలెను. ఒకజత గాజులు, ఒకజత కమ్మలు, రెండు ఉంగరాలు, ఒక తాయిత్తు, రు. 6 పంపితే శాంపిల్సుగా పంపబడును. నచ్చనిచో డబ్బు వాపసు చేయబడును. ఏజన్సీమరతులు, క్యాటలాగు ఉచితము. 4 (2-80)
FANCY NEW GOLD WORKS,
Post Box 282, (A. P, M) Lahore.

సులభమార్గము
దగ్గు, ఆయాసము
నివారించుకొనుటకు
కాశ్మీర్
ఒకటిచే
డిస్ట్రిబ్యూటర్లు:- ఈశ్వర ఫార్మసీ,
పి.బి. 127, మద్రాసు.

మీ వెంట్రుకలను కాపాడుటకు
మార్గము
మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది...చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది. వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా
కామినియా నూనె (రిజిస్టర్డు)
ఆపని చేస్తుంది...మరపురానిది...దాని అద్వితీయమైన సువాసన—పేరుకు తగినట్లు పని చేస్తుంది. నెం. 1.
1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13.
వి. పి. ఖర్చులు వేరు.
రు. 0-0-9 స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.
అన్ని హోట్ల దొరకును.
సోల్ ఏజంట్లు:
ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,
బొంబాయి, 2.



సోల్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను:—
యూనివర్సల్ ట్రేడర్సు,
మెట్టుగుడి, సికింద్రాబాదు.

బియ్యపు ఎద్దడి-పట్నాలలో కష్టాలు

ప్రభుత్వపద్ధతులగురించి ఆలీబేగుగారి విమర్శ

చవుకడిపోలవలన ప్రయోజనం లేదు

బెజవాడ, జూన్ 13:—

బెజవాడలో ఆహారసమస్యను గురించి చర్చించుటకుగాను అన్నిపార్టీల తరపున ఒక మహాసభ రామమోహన లైబ్రరీయందు కాంగ్రెస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రావు ఎం. ఎల్. ఎ. గారి అధ్యక్షతను జరిగెను. అందు అనుమర్లపూడి సీతారామారావుగారు, మహబూబ్ అలీబేగ్ సాహెబు ఎం. ఎల్. ఎ. గారు కడియాల గోపాలరావుగారు, మునిసిపల్ వైస్ చైర్మెన్ రావుసాహెబు జా॥ గోవిందరాజులునాయుడుగారు తమ్మా నాగిరెడ్డిగారు, కాంగ్రెస్ రాజగోపాలరావుగారు మొదలగువారు పాలాడుచుండి పాల్గొనిరి.

ఆలీబేగుగారి విమర్శ

ఆలీబేగు సాహెబుగారు వుపన్యసించుచూ దేశములో పండినపంట మన దేశమునకు సరిపోదని స్పష్టము సరియైనదికాదు. తాను వుత్తరహిందూస్థానం తిరిగి వచ్చితి ననియు అచ్చట చాలామందివర్తకులతో మాట్లాడగా మనదేశమునకు మించి ఇతరదేశములకు ఎగుమతిచేయ వీలగునంత గోధుమపంట పండుతున్నదనియు ప్రభుత్వమువారు యుద్ధము నిమిత్తం నాలుగుసంవత్సరములకు కావలసిన ఆహారపదార్థములు నిల్వచేయుటవల్లనున్ను ఇరాన్ ఇరాక్ మొదలగుచోట్లకు ఎగుమతులు చేయుటవల్లను మనకు ఏర్పడినయిన హక్కులు లేకుండా నిరాకరించుచున్న సీలోను దక్షిణాఫ్రికాలకు పంపుటవల్ల మనకు ఈ చిక్కు ఏర్పడుచున్నదనియు చెలిపిరని నడివిరి. ఇదిగాక వర్తకులందరు స్వలాభం కోసం కొంతకాలం సరుకును దాచుచూ ధరలు పెంచుచున్నారు. బట్టల ధరలు తగ్గించుటకు మిల్లులవారు ప్రభుత్వంవారు కలసి ఒప్పుకొనినట్టు ప్రజలు వర్తకులు గవర్నమెంటు కలిసి ధరలు నిర్ణయించుకొనిన మంచిది. ఇప్పుడు వారు బియ్యపు డిపోలను పెట్టుచున్నారు. వాటివల్ల ఏమీ లాభంలేదు. మొత్తంగా ధర తగ్గి తగిన వుత్పత్తివుండి సరుకు అందుబాటులో వుంటేనే గాని లాభం లేదనిరి.

తీర్మానాలు

ఆఖరులో కొన్ని తీర్మానములు చేయబడెను. అందు ముఖ్యమైనవి, గ్రామపట్టణ జిల్లా ఆహార పదార్థముల కమిటీలు ఏర్పడవలెను. ప్రజారక్షణ దళాలు ఏర్పడవలెను. పట్టణములలో రేషనింగు పెట్టవలెను. కో-ఆపరేటివు స్టోర్సు కో-ఆపరేటివువారు పెట్టుబడులతోను జరుపవలెను. బట్టలు కిర్సనాయిలు సప్లయి ఆందోళన జరుపవలెను. ధరలకంట్రోలు చేయవలెను. తిండి గింజలను తొలగించుట ఆహార పదార్థముల వుత్పత్తి విరివిగా జరుపుట మొదలుగాగల పనులు చేయవలెను అని తీర్మానించిరి.

తిరుపతి పురపాలకసంఘము

డిటెక్షన్‌లో నున్న అధ్యక్షుని సభ్యత్వమునుగూర్చి వివాదము

సభ్యత్వం రద్దైనదని తీర్మానం

తిరుపతి, జూన్ 15:—

ఈదివము తిరుపతి పురపాలకసంఘ సాధారణసమావేశము ఉపాధ్యక్షులు శ్రీ కె. హెచ్. అబ్దుల్‌మజీద్ సాహెబుగారి అధ్యక్షతక్రింద జరిగెను. అందులో ఆఫీసు సిబ్బందులకు యుద్ధ అలవెన్సు యిచ్చునట్లు తీర్మానించడమైనది.

పిదప వేలూరు జైయిలులో వున్న సంఘాధ్యక్షులు శ్రీ యం. శ్రీనివాసాచారిగారి సభ్యత్వమునుగూర్చి చర్చ జరిగింది. కమిషనరుగారు, తాము, శ్రీనివాసాచారిగారికి తను సభ్యత్వమును గోల్పోయినట్లు తెలియజేసిరనియు, అందుకు బదులు శ్రీనివాసాచారిగారు జైయిలునుండి వ్రాసినట్లున్నదానిని జైయిల్ సూపరింటెండెంటు తమ యొద్దనుంచుకొని ప్రభుత్వపువుత్తరవు వచ్చిన పిమ్మట పంపెదమని తమకు వ్రాసినట్లున్నదనిరి.

పిదప చర్చజరిగెను. చర్చకు పిమ్మట ఈ దిగువకలిన తీర్మానము గావింపబడెను. "శ్రీ శ్రీనివాసాచారిగారు తమ సభ్యత్వమును పొడిగింప పెడుకొనలేదనియు ఆ కారణముచేత అతని సభ్యత్వమును గోల్పోయిరి." ఈ తీర్మానమును తెలిపిరించి శ్రీ బాబుగారు శ్రీనివాసాచారి సభ్యత్వమును గూర్చి చర్చించుటకు సభకు అధికారము లేదని తెల్పుతూ, యొక సవరణతెచ్చెను. అధ్యక్షులు ఈ సవరణను తోసిపుచ్చిరి.

పిమ్మట సభ్యులు అనేకులు సభను విడిచిపోవుటకు ప్రయత్నించిరి. అప్పుడు శ్రీ బాబుగారు అధ్యక్షులను సభను నిలుపరాదనియు, ఇంకను అనేక కార్యక్రమములు వున్నవని తెల్పిరి. కాని "ఆర్డర్ మొదటు" తీర్మానము తెచ్చి సభను ఖాళీ చేసిరి. (స్వ. వి.)

గొప్పయింట వివాహములు

నెల్లూరు, జూన్ 11:—

నెల్లూరుజిల్లాలోని బుచ్చిరెడ్డిపాళెం గ్రామములో నే 9 న శ్రీయుత బెజవాడ రామచంద్రారెడ్డిగారి ద్వితీయపుత్రిక శ్రీ లలితమ్మకు శ్రీ కొమ్మ కోదండరామిరెడ్డిగారికి ఇచ్చి వివాహము జరుపబడెను. కొమ్మ సుబ్బరామిరెడ్డిగారికి శ్రీ కామమ్మకు, శ్రీ సర్వస్వతమ్మకు చేవూరు కృష్ణారెడ్డిగారికి యిచ్చి వివాహము జరుపబడెను. పై వివాహములకు జిల్లాలోని ప్రముఖులు అనేకులు వచ్చియుండిరి. సాయంకాలము పార్టీ జరిగినది. పై మూడు వివాహములు అతి వైభవముగా బుచ్చిరెడ్డిపాళెంలో జరిగెను.

బెజవాడలో

బెజవాడ, జూన్ 13:—

శ్రీ రాజా వాకిరెడ్డి దుర్గా సదాశివేశ్వరప్రసాద్ బహద్దూర్ జమీందారు (జయంతిపురంరాజా) యం. యల్. ఏ. గారి పదూత్తరాలి పోలి అను ఉపాధ్యాయినిగారిని గుర్గిరాల కాపురస్థులు జంపాల గోపాలరావుచౌదరిగారి కుమారుడు బి॥ ఫార్మసారిధివర ప్రసాద్ గారికి ఇచ్చి బెజవాడలో అతివైభవముగా వివాహము జరుపబడెను. (స్వ. వి.)

బెజవాడ కార్మికసంఘ వార్షికోత్సవం

బెజవాడ, జూన్ 13:—

బెజవాడ ప్రెస్‌వర్కర్స్ యూనియన్ 6-వ వార్షికోత్సవం, పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారి అధ్యక్షతను 13 వ తేదీ జరిగెను. కార్యదర్శి నివేదిక చదివిరి. నివేదికలో ఈ సంవత్సరం యూనియన్ సాధించిన కోర్కెలు తెలియజేయబడెను. ముఖ్యముగా ప్రెస్‌వర్కర్సు రూ 1, 2, 3 లు వార్ అలవెన్సు సంపాదించగలిగారు. వర్కర్సుకు కలిగిన కష్టాలు ఎప్పటికప్పుడు పరిష్కారయుచేయబడెను.

(1) పరిజారులకు యుద్ధపుట్టే అలవెన్సుల నియ్యవలెననియు, (2) శాసనంక్రింద రక్షణగల కార్మికసంఘాలకు రికగ్నిషన్ నొసగవలెననియు, ఈ దేశంలోని కాగితం ఉత్పత్తిలో సగమైనా ప్రజల ఉపయోగిమునకు ప్రత్యేకింపవలె ననియు ప్రజల కధికారులు చొరవనుండు విరివిగ సప్లయి చేయవలెననియు తీర్మానించిరి. రాయలసీమ కరవువిధికి దరఖాస్తుగబడెను.

శ్రీ శాకమూరి లక్ష్మయ్యచౌదరిగారి విడుదల

బెజవాడ, జూన్ 13:—

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులను కాకమానూ లక్ష్మయ్యచౌదరిగారు జబ్బుగావున్న కారణంచేత ప్రభుత్వంవారు అలీపూర్ జైలునుండి విడుదల చేసిరి. చౌదరిగారు బెజవాడ వచ్చిరి. శ్రీ లక్ష్మయ్యగారు చాలా నీరసముగా వున్నారు. వీరు అ. భా. జాతీయోపసంఘ సభ్యులు. ఆక్షేపణీయమగు కరపత్రములు పద్దనున్నవను కారణముచే గత ఆక్టోబరులో వీరికి 18 నెలల కఠినశిక్ష విధింపబడెను. (స్వ. వి.)

విశాఖపట్నంలో అగ్గిపెట్టెల కరవు

విశాఖపట్నం, జూన్ 14:—

సుమారు నెలా పదునైదు రోజులనుంచి అగ్గిపెట్టెలు తునిమొదలు విజయనగరంవరకు గల యీ ఏరియాలో దినుసుగా కాబడుట లేదు. ఏరుకాణములలోను కూడ ఒక్క అగ్గిపెట్టెయైనను లభించనందున ప్రజలు చాల యిబ్బందిపడుచున్నారు. ఎప్పటికప్పుడే సరకు వచ్చునని వర్తకులాశించుచున్నారు కాని యింతవరకు సరకు దినుసుగా యగుట కాన్పించదు. రైల్వేవారు వేగను యివ్వక పోవడంవల్లనే బహుశా యీ సరకు దినుసుగా యగుటలేదని వర్తకులనుచున్నారు. ప్రభుత్వమువారు త్వరలో సరకు యిచ్చుటకు దినుసుగా ఆర్డ్యో జేర్పాటు చేసినగాని యీ యిబ్బంది తొలగదు. (స్వ. వి.)

కమ్యూనిస్టు ఆఫీసు సోదా

తిరుపతి, జూన్ 15:—

ఈదినము తిరుపతి పోలీసు తిరుపతి కమ్యూనిస్టు ఆఫీసును నాల్గుఘంటలసేపు సోదాచేసిరి. సుమారు 150 ఆఫీసు పుస్తకములు, దస్తావేజులను తీసుకొనిపోయిరి.

తిరుపతి కమ్యూనిస్టువారుగాలైన శ్రీయుత ఆర్. యం. రత్నం, వి. వరదరాజారావుగారి యింటినికూడ సోదాచేసిరి. అన్ని కరపత్రములు పుస్తకములను పోలీసువారు తీసుకొనిపోయిరి. (స్వ. వి.)

ఆంధ్రదేశ వార్తలు

నెల్లూరు

జూను 16:—నెల్లూరు తిప్పరాజు వారి వీధిలో శ్రీ సుందరరాజారావుగారి యింటిలో పట్టపగలు దొంగలుపడిరి. నెల్లూరు పైయులువేస్టేషనులో పట్టపగలు పిక్ పాకటింపవలన 250/- రూపాయలు అపహరించబడెను.

శ్రీ వంగల్లు కోదండరామి రెడ్డిగారికి లేదే 7 నుండి మరొకనెల పెరోల్ పొడిగించిరి. శ్రీ తిప్పారెడ్డి, రామి రెడ్డిగారి పెరోల్ పదిరోజులు పొడిగించబడినది.

(స్వ. వి.)

పొన్నూరు

జూను 14:—యీ సమీపమున గల వల్లటూరులో నూతనముగా నిర్మింపబడిన శ్రీ మల్లేశ్వరార్థిభమరాంబా దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవము శ్రీ శింగంశెట్టి పెదకోటయ్య, అంబటి తిరుపతిరాయుడుగార్లచే అతి వైభవోపేతముగా నిన్న యీ రోజున జరుపబడెను. యీ సందర్భమున అన్ని కులముల వారికి సుమారు 10 వేలమందికి భీదవారికి విరివిగా అన్నదానము చేయబడెను. చాలా మంది యాత్రికులు చుట్టు గ్రామాదులవారు తిరుణాలకు వచ్చు యాత్రికులవలె వచ్చి స్వామివారిని సందర్శించి వెళ్లిరి. యీ రోజు గూడా వుత్సవము జరుగును. నిన్న పురాణ హరికథల కాలక్షేపములు చేయబడెను.

(స్వ. వి.)

బెజవాడ

జూను 15:—నందిగామతాలూకా తమ్మిశెట్టి శ్రీ మృత్యుంజయరావు పంతులుగారిని కృష్ణాజిల్లా గ్రామీణ పల్చేజరు ఆఫీసుకు మార్చినందులకున్ను శ్రీ వేసిన చార్యులుగారు అసిస్టెంటు కమర్షియల్ టాక్సు ఆఫీసరు జిల్లాకలక్టరు ఆఫీసుకు మార్చినందులకుగాను క్లబ్బువారు వీరి గౌరవార్థం అల్పాహారవిందు గావించిరి.

నాగ్ల వెంకటేశ్వరరావుగారి గౌంవార్థం మల్లెల శ్రీరామమూర్తిగారు దిపాక్షిలో లాడ్జియందు అల్పాహారవిందు గావించిరి. ఆ సందర్భమున జరిగిన సభకు బెజవాడ మునిసిపల్ వైస్ చైర్మెన్ రావుసాహెబు జా॥ గోవిందరాజుల నాయుడుగారు అధ్యక్షతవహించిరి. చల్లా జగన్నాథంపంతులుగారు స్వామినాథ పిల్లటూరు పెడ్రోలు సూర్యనారాయణరావుగారు, డాక్టరు పి. శ్రీనివాసాచారిగారు, జస్టిస్ నారాయణరావుగారు, అయ్యంకి వెంకటరమణయ్యగారు మల్లెల శ్రీరామమూర్తిగార్లు వుపన్యసించిరి

శ్రీ వెంకటేశ్వరరావుగారు సముచితమగు రీతిని కృతజ్ఞతను చెల్లించిన పిదప సభ ముగిసెను.

భీమవరం

జూను 14:—ఆంధ్ర ఆయుర్వేద వైద్యమండలి అధ్యక్షులను శ్రీ పేదాల తిరుమల వేంకటరామానుజ స్వామిగారు భీమవరం తాలూకా ఆయుర్వేద వైద్యమండలివారి ఆహ్వానమునైన భీమవరం దయచేసినారు. గ్రామవైద్యోగీయుల భవనమందు నిన్న సాయంకాలము వారికి ఘనమైన సత్కారము మొసంగిరి. పలువురు ప్రముఖుల ఆధ్యక్షతలో ఆహ్వానింపబడిరి. అల్పాహారవిందు తర్వాత శ్రీ రామానుజస్వామిగారు ఆయుర్వేద వైద్యుల కర్తవ్యము సంక్షేపాలము విజ్ఞానవ్యాప్తి మొదలగు విషయములను గురించి గంభీరముగా ఉపన్యసించిరి. ఈ రోజు వుదయము వారికి వీడ్కోలు మొసగిరి. శ్రీ రామానుజస్వామిగారు కృష్ణాజిల్లా వారి యాహ్వానముపైన బందరు వెళ్లిరి.

భీమవరం తాలూకా ఆపరేటివు అడ్మినిస్ట్రేటివ్ ఇనస్పెక్టరుగారైన శ్రీ పి. హెచ్. నరసింహంగారు భీమవరం తాలూకా ఉప్పులూరుగ్రామములో నూతనముగ ఒక కో ఆపరేటివు స్టోర్సును స్థాపించిరి. సదరు స్టోర్సుకు శ్రీ యర్రా శేషయ్యగారు (అధ్యక్షులు) (శేషయ్యగారికుమార్తె) శ్రీ యర్రా శేషయ్యగారు (కార్యదర్శి) శ్రీ నిమ్మల కృష్ణమూర్తి, శ్రీ యర్రా శ్రీరాములు, శ్రీ యర్రా తిరుమలరావుగార్లు కార్యవర్గసభ్యులుగా ఎన్నుకొనబడినారు.

భీమవరంలో స్థాపించబడిన బూరుగుపూడి గంగయ్య మెమోరియల్ స్కూలుయొక్క వార్షికోత్సవము, ఈ ఉదయము, రిటైర్డు డివిజనల్ ఆఫీసరుగారైన శ్రీ బి. వి. శేషగిరిరావునాయుడుగారి అధ్యక్షతను జరిగినది. శ్రీ యం. సూర్యనారాయణపంతులుగారు (రిటైర్డుడిప్యూటి ఇనస్పెక్టరు ఆఫ్ స్కూల్సు) శ్రీ వంగల వెంకటస్వామి, (బి. ఎ.) శ్రీ గోవ్యుల అచ్యుతరామయ్య (వకీలు) మొదలగు ప్రముఖులు సందర్భమున ప్రసంగించిరి. వార్షికోత్సవము విజయవంతముగా ముగిసినది. (స్వ. వి.)

బంగారు వెండి ధరలు

బెన్నవురి, జూన్ 16:— 1-0 Ko.

పవరను 1-8	(టోకు ధర)	58-8-0
పవరను 1-8	(రిటైలరధర)	58-12-0
పెట్లా బంగారు	(కుటం)	81-12-0
గోల్డు యూసా తులము 1-8		81-0-0
సీమవెండి తులము 100-8 (కిడి)		124-8-0
వెండి తులం	1-8	1-4 0

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, జూన్ 16:—

(551 పౌ॥ బా॥ 1-8 ఎక్సు పోస్టాగిడ్డంగులు)		
క్రొత్తరకం పెషిలాపట్టు ఆఫీసురకం		
,, ,, ,,	89-4-0	90-0-0
తేరుపెనగనూనె (ఇంగ్లీషుపోర్టుండి 500 పౌనులు గలది 1-8 చిక్కురకం		స్టాకులేదు
ఎక్స్‌పెల్లర్		184-0-0
కొంకోయనూనె 38 పౌనులు గల డబ్బా 1-8		17-4-9
ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం		215-0-0
వక్కర		
కొచ్చీరు	42-9-8	44-15-9

స్వదేశి మిల్లు నూలు

మద్రాసు, జూన్ 16:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు. అ.	పై.
64/2 నిప్పాన్ చలవరకం	48-0-0	
జపాను లెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ)	స్టాకులేదు
(150 నెం. 1) పోతి	,,	
2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు)		
జపాను లెయాన్ నూలు		స్టాకులేదు
మధురమిల్లు నూలు 20" నెం. (10 పౌనులకట్ట) బూడిదెరంగు	28-8-0	
40 నెం. (5పౌ॥కట్ట) బూడిదెరంగు		స్టాక్ లేదు
60 నెం (5పౌనులు) బూడిదెరంగు	27-4-0	
30 నెం (5 పౌనులు)	44-0-0	
(కోయంబత్తూరు మిల్లునూలు)		
మదరాసు ధరలు		
20 కొచ్చిన్ (10 పౌ॥ కట్ట)		స్టాకులేదు
20½ కంబోడియా (10 పౌ॥ కట్ట)	23-8-0	
40 నెం కామధేను (10 పౌ)	26-8-0	
40 నెం సోమసుందరం (10 పౌనులు)	26-8-0	
40 నెం కొచిన్ (10 పౌనులు)		స్టాకులేదు
60 నెం పయనీరు (5 పౌ)		,,
80 నెం కొతారి	27-0-0	
60 నెం ధనలక్ష్మి (5 పౌ)		స్టాకులేదు
60 ఎస్. నెం కొచ్చి (5 పౌ)		,,
80 నెం. పయనీరు (5 పౌనులు)		,,
80 నెం.	50-0-0	
100 నెం. పయనీరు	,,	స్టాకులేదు
,, ,, ఇతర రకాలు		,,
28 నెం (10 పౌ)	23-0-0	
30 నెం ,,	24-0-0	
32 నెం ,,	25-0-0	

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, జూన్ 15:—

	కడపటి ధర	తొలిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
కొన్సు బార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండన్ సత్తురేకులు

లండను, జూన్ 15:—

	జనకటి ధర	తొలిధర
ఇంగ్లీషు సత్తురేకులు (ఇంగాట్సు)		
,, ,, పౌ	261¼	261¼
మలాంచేసిన డోరియారేకులు (యఫ్. ఒ. బి. బొంబాయి) పౌ	25⅞	25⅞

అఖిల భారత వాతావరణం

పూనా, జూన్ 16:—

(1) అత్యధిక (2) అల్పోష్ణములు (3) కడచిన 24 గంటలలో వానలుపడ్డ వివరాలు జూన్ 12 వ తేదీ ఉదయం 8 గంటల వరకు లెక్కలు దినపత్రికలందు బడియున్నది.

	(1)	(2)	(3)
అలహాబాదు	102	87	0
బొంబాయి	86	69	0
కలకత్తా	94	83	0.1
కాన్పూరు	102	86	0
కటకం	96	77	0.9
డార్జిలింగ్	65	58	0.8
ఢిల్లీ	104	81	0
డేరా దున్	94	71	—
జబల్‌పూర్	114	84	0
కరాచి	91	83	0
లాహోరు	113	85	0
లక్నో	101	83	0
మచిలీపట్నం	97	82	0
నాగపూరు	101	77	—
పాట్నా	96	81	0
పెషావరు	100	82	0
షిలాంగ్	78	63	0.1
సిమ్లా	79	62	0

"శ్రీ కె. రాధాక్రిష్ణయ్య, బి. ఏ. గారు గుంటూరుజిల్లా" అమ్మనబ్రోలు వంగు టూబాబో ఎక్సైజు ఆఫీసరుగ నియమింపబడిరని తెలియుచున్నది"

ఇండియా టీ అభివృద్ధి

పదిలక్షల యకరాలలో
పదిలక్షల కార్మికులు
నడుచేత తేయాకు తోటలు ఐదుమిందు పదిలక్షల యకరములు భూమిని ఆక్రమించాయి. వీటిలో పదిలక్షలమంది కూలీలు చాలా సుఖంగా సంతోషంతో పనిచేస్తూవున్నారు. ఎక్కడెక్కడ తేయాకుతోటలు చేరావున్నవో అక్కడ మీరు కూలీల క్రొత్తనమూనా చూస్తారు. ఎందుచేతనంటే రకరకాల వాటిలో. పట్నాలకు చెందిన మనుష్యులు చిన్నదమ్మురవలె దర్శనాలు పుంజున్నారు అని మెలసి పనిచేస్తూవున్నారు ఇండియా టీని మీరు విడువకుండా సేవిస్తూవున్నప్పుడే దాని పరిణామంగా—శ్రమచేస్తున్న భారతీయ కార్మికులు సుఖదాయకముగా జీవించడానికి అవకాశం ఏర్పడుతుంది. టీని తాగడానికి అలవాటుపడి మీ కూలి సోదరులకు సహాయపడండి.

"ఇండియా టీ ప్రగతి" అనే పేరుగల పుస్తకం మీకు దొరికితే ఇందాక ప్రస్తావించిన కల్పనకు, బాగుకు దోహదపడేవారు అంత వాగా పోరుపడుతుంది. మీరిష్టమైనను చిత్రంలో, సీలోను, తేయాకు నాటారిని అమ్మేవారిలో వారుంటే, కమిషనర్ ఆఫ్ ఇండియా, ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డు, పోస్టు బాక్సు నంబరు 2172, కలకత్తాకు వ్రాస్తే మీ రీతిన్ని పుస్తకమును ఉచితముగా పొందగలరు.
ఇండియా టీ
ప్రపంచ ప్రముఖ పానీయము
ఇండియన్ టీ మార్కెట్ ఎక్స్‌పాన్షన్ బోర్డువారు ప్రకటించినది
IX 156

ఇండియన్ తేయాకులలో
శ్రేష్ఠమైనది


ఉత్తేజకరమైనది
నేడదిర్చును
జా కూజ, తెల్లని లేబిల్ అండ్ టీ గిరిల్
LTK 318

రెక్రూట్ మెంటు
రాయల్ ఇండియన్ నేవీ ఇండియన్ ఆర్మీ, ఇండియన్ విమానదళాలకు
రెక్రూట్ మెంటు
మద్రాసు, అసిస్టెంటు టెక్నికల్ రెక్రూటింగ్ ఆఫీసరుగారు త్వరలో నెల్లూరుజిల్లాలో సంచారము చేయుదురు. నావికాదళం, సేన, విమానదళములలో చేరగోరు గుమాస్తాలు, టెక్నీషియనులను వారు ఆయా మకాములందు సందర్శింతురు.
సంచార కార్యక్రమం

పట్టణాలు.	సందర్శించు స్థలము.	తేదీ, కాలము.
నూలూరు	తాలూకా ఆఫీసు	21-6-43 ఉ॥ No 8 ల to No 12 ల
గూడూరు	డిట్టో	21-6-43 మ॥ No 2 నుంచి 22 తేదీ ఉ॥ No 9 ల
సంగం	ట్రావెలర్స్ బంగాళా	22-6-43 మ. No 1-30 to 3-30 ల
ఆత్మకూరు	తాలూకా ఆఫీసు	22-6-43 మ॥ 4-30 నుంచి 23 తేదీ ఉ॥ 11 ల
ఉదయగిరి	డిట్టో	23-6-43 మ॥ No 12 to No 2 ల
కనిగిరి	డిట్టో	23-6-43 సా॥ No 4 నుంచి 24 తేదీ మ॥ No 12 ల
దర్శి	డిట్టో	24-6-43 మ॥ No 1 to సా॥ No 8 ల
పొదిలి	డిట్టో	24-6-43 మ॥ No 2-30 to సా॥ No 6 ల
కందుకూరు	డిట్టో	25-6-43 ఉ॥ No 8 నుంచి 26 తేదీ ఉ॥ No 7 ల
కావలి	డిట్టో	26-6-43 ఉ॥ No 8 to No 11 ల
నెల్లూరు	కలెక్టరు ఆఫీసు	26-6-43 మ॥ 12-30 నుంచి 27 తేదీ సా॥ 6 ల

ఆహారధాన్యాల పంపకం

బొంబయిసభ ముగిసింది

బొంబయి, జూను 15:—

బొంబయి, ఇతర రాష్ట్రాల ప్రతినిధులు నోరూ ఆహారధాన్యాల సమస్యలపై రెండు రోజులు చర్చించి మేజర్ జనరల్ ఇ. పుచ్చేగారు వ్యాఖ్యానించిన ఇదివరకే వెళ్లిపోయారు. సమీక్షణ ఇండియాలో ఆహారధాన్యాలకొరత, లేదనిగాని విషయాలు చర్చించారట. మళ్లీ జూలైలో ఎప్పుడు బొంబాయి సమావేశాలు జరుగుతాయి.

70 కోట్ల గజాల జనపనారగుడ్డ

కలకత్తా, జూను 15:—

[illegible] అమెరికా ఆర్డినెన్సు సప్లయి కొయ్యబోయేందుకు అమెరికా ఆర్డినెన్సు సప్లయి కాంట్రాక్టులను ఇవ్వడం వారు కాంట్రాక్టు ఇవ్వబడింది.

విశాఖపట్నంలో ఆహారపదార్థాల కష్టాలు

విశాఖపట్నం, జూను 14:—

ఈ పట్టణమున కూరల "ఫుడ్ రిలీఫ్ కమిటీ" స్థాపింపబడి, కమిటీవారు రేషన్కార్డు విజనల్ ఆఫీసువద్దకు రాయబారము పంపినప్పటినుండియు బియ్యం యిబ్బంది కొంతవరకు తగ్గినది. ప్రస్తుతం పురమందలి 32 వార్డులలోను కూడ బియ్యం డిపోల నేర్పాటు చేయబడింది.

ప్రతి మనిషికి 4 శేర్లు బియ్యం కంటె ఎక్కువ అమ్మరుండా చూచుటకు, అమ్మకపుదారులు యేలిక్షైమైన మోసము చేయకుండ తనిఖీ చేయుటకు కలక్టరాఫీసు సుమారు లాంకొక్క కొక్కొక్కడ డిపోలు ఏర్పాటు నియమించబడిరి.

మునిసిపల్ వైస్ చైర్మన్ గారి డిపోలలో ఆర్. డి. ఆఫీసుగారికి చేయేర్పాటు చేయబడిన ధరకు రూపాయి 1 కి అరుపైసలు తగ్గించి బియ్యం అమ్మించుచున్నారు.

కొనుగోలు బియ్యం యిబ్బంది కొంతవరకు తగ్గినదని చెప్పవచ్చును కాని యిపుడు అమ్మబడుచున్నవి చేబియ్యం అనుటకన్న చాలమంది కడుపునొప్పి, కాళ్లనుకు, అన్నం అరగపోవుట మున్నగు బాధలకు లోనగుచున్నారని పౌరులు చెప్పుకొనుచున్నారు. (స్వ. వి.)



మీకు వివరములకు మెయిలో అడ్డరులక నీకు అడ్రసుకు వ్రాయుడు.

వరసూన్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
రోడ్డుఫీల్డ్, సేలం.

హెచ్చు లాభాలపన్ను ఆర్డినెన్సు

భారత వర్తకమండలివారి ప్రతిఘటన

బొంబాయి, జూను 12:—

హెచ్చు లాభాలపన్ను ఆర్డినెన్సులోను, పెట్టుబడి ధనముయొక్క వినియోగమును నిషేధించు చుడి ఫైనాన్సు ఆర్థిక ఇండియా రూలు కు ఇండియాప్రభుత్వం వారు గావించిన సవరణలలోను ఆక్షేపణీయమును విషయములను తెలుపుచు భారతవర్తకమండలివారు ఇండియా ప్రభుత్వంవారికి దీర్ఘమగు లేఖ నొకదానిని వ్రాసియున్నారు.

ఆర్డినెన్సుల మూలకంగా ఆర్థికవిషయములలో చర్య గైకొనుట కడుంగడు ఆక్షేపణీయమని ప్రధానమున మండలివారు తెలుపుచున్నారు.

ఎస్సెన్సుమెంటు చేయు పద్ధతి పన్ను వసూలుచేయువారికి యిబ్బందికరముగాను, భారకరముగాను వుండుననియు, కొన్ని ప్రత్యేక తగ్గింపులు పరిగణించి, ప్రత్యేక ప్రమాణముల నిర్ణయించి, ఆ ప్రమాణములనుబట్టి తమపై ఎస్సెసుమెంటు విధింపవలెనని యిదివరకే చాలామంది దరఖాస్తులు పెట్టిరనియు మండలివారు తెలుపుచున్నారు.

హెచ్చు లాభాలలో 100 కి 20 వంతులు విధిగా డిపాజిట్టు చేయవలెనను సిద్ధాంతము చాలా ఆక్షేపణీయమైనదనియు, ఆర్డినెన్సు ద్వారా మోపబడిన బాధ్యతలను సక్రమముగా నిర్వర్తించుచో హెచ్చు లాభాలన్నియు తుడుచుకొని పోవుట మాత్రమే గాక, లోటును సాధారణ లాభములనుంచి భర్తీచేయవలసివచ్చునని యు మండలివారు తెలుపుచున్నారు.

బోనస్సులను కంట్రోలు చేయు పద్ధతిని మండలివారు తీవ్రముగా ఖండించుచున్నారు. కంపెనీలవారు తమ పనివారికి బోనస్సులు మాన్నసవానిని ఒకరీతిగా యిచ్చుచో, అనుమతి నిరాకరించుటకు రాబడిపన్ను అధికారికి వరకే అధికారము కలదనియు, బోనసులిచ్చు విషయమున యజమానుల స్వాతంత్ర్యము నింకను తగ్గించుట ఉచితము కాదనియు మండలివారు తెలుపుచున్నారు.

స్పెషలుకోర్టుల తీర్పులమీద అపీలు

ఢిల్లీ, జూను 15:—

ఢిల్లీలో ప్రభుత్వోద్యోగిగా వుండిన లజపతిరాయిగారి యింట్లో 93 కాంగ్రెసు బుక్కులను దొరికాయని లజపతిరాయిగారిమీద కేసుచేశారు. స్పెషలుకోర్టువారితనికి రెండేళ్లు కఠినశిక్ష వేశారు.

జ్వాలాబాంబుకేసులో శివలాలు అనే అతనికి రెండేళ్లు కఠినశిక్ష వేయబడెను.

పురమందిరానికి నిప్పుపెట్టిన కేసులో హరిచరణ అనే అతనికి 18 నెలలు కఠినశిక్ష వేయబడెను.

ఈ మూడు తీర్పులమీదా ఢిల్లీ జిల్లాజడ్జీ కోర్టులో అపీలుచేశారు. జిల్లాజడ్జీ డి. ఫాల్టా గారివారి అపీళ్లను విన్నారు.

ఈ నెల 4 వ తేదీని చేయబడిన అర్డినెన్సు కూడా చెల్లదని ఫెడరలుకోర్టువారు తీర్పు చెప్పివుండలేదు గనక యీ అర్డినెన్సు చెల్లదని మీరు వాదించగూడదని లజపతిరాయిగారి అపీలులో జడ్జీ న్యాయవాదితో చెప్పాడు.

శివలాలు అపీలుకు జడ్జీ వాయిదావేశాడు.

హరిచరణుడిమీద 2000 రూపాయలకు జామీను పుచ్చుకొని ఆతనిని వదలవలెనని జడ్జీ వుత్తరవు చేశాడు.

వంద్ల పరిశ్రమ

పెషావర్, జూను 15:—

పెషావర్‌కు ఆరుమైళ్లదూరాన వశిపూర్‌లో వంద్లపరిశ్రమ ఫ్యాక్టరీ నొకదానిని గౌరతప్రభుత్వం నిర్మిస్తున్నారు 25 లక్షల రూపాయల ధనంతో పనిచెయ్యటానికి. దీనివల్ల వంటదార్లకు పంపకందార్లకు ప్రయోజనకారి కావటానికి ఒకసంఘం ఏర్పడబడుతోంది. మద్రాసునుంచి ఎ. వి. రెడ్డిగారు పని చూస్తున్నారు. ఈసాలున ఆరులక్షల రూపాయల విలువగల దబ్బాలు తయారుచెయ్యబడగలవు. ఈలోపున ఆయన స్వంతయంత్రాన్ని తెప్పించుకొని పని ప్రారంభించారు.

భారతీయపరిశ్రమాభివృద్ధికి ఆటంకాలు

ప్రభుత్వవిధానం, బ్రిటిషువర్తకుల అనుమానాలు

జి. ఎల్. మెహతాగారి వివర్య

బొంబాయి, జూను 14:—

యుద్ధానంతరము ఇండియా ప్రభుత్వము నాశ్రయించు ఆర్థికపారిశ్రామిక విధానముపై ఇండియా దేశపు పారిశ్రామికాభివృద్ధి ఆధారపడియుండునని సేఠ్ సాయం కాలము ప్రోగ్రెసివ్ గ్రూపు సభలో సదస్యసించుచు జి. ఎల్. మెహతాగారు చెప్పిరి.

యుద్ధం ప్రారంభమైనప్పుడు భారతదేశము పారిశ్రామికంగా కొంత అభివృద్ధి నొందియుండినను, గొప్పయుద్ధము నిర్వహించుటకు తగినపరిశ్రమలు దేశములో లేకపోయెను. ఇతర దేశముల ఆర్థికస్థితిలో గొప్ప మార్పులు జరిగినను ఈ 20 సంవత్సరములలో భారత ప్రభుత్వమువారి ఆర్థిక విధానములో మార్పులేమియు జరుగలేదు. యుద్ధ సమయమున యిదివరకున్న పరిశ్రమలకు కొంత ప్రోత్సాహము కలిగినను, యంత్రసామగ్రి, పరికరాలలో లేకపోవుటవల్ల క్రొత్తపరిశ్రమలేర్పడు నవకాశము కలుగలేదు. భారతదేశము స్వయంపర్యాప్తమై, ప్రాచ్యదేశములకు కొనాతగా నుండగలదని ఆశింపబడెను, కాని ఈ ఆశలు నెరవేరలేదు. భారతపారిశ్రామిక నిర్మాణము నందలి లోపములు బాగుగా తెలియవచ్చినవి. మనదేశములో పరిశ్రమలు వృద్ధికాకపోవుటకు యుద్ధపరిస్థితులు కొంతవరకు కారణమైనను, ప్రభుత్వము వారవలంబించుచున్న ఆర్థిక, పారిశ్రామిక విధానంగూడ చాలావరకు కారణము. భారతదేశపరిశ్రమ లభివృద్ధి యగుచో తమ పరిశ్రమ భివృద్ధి కెట్టి ఆటంకము కలుగునో యని బ్రిటిషువారు భయపడుటగూడ ఇందు కొకకారణము. పరిశ్రమల విషయమై అడ్డినిబేధములవారవలంబించుచున్న పద్ధతులను భారతప్రభుత్వ మవలంబించుచున్న పద్ధతులను పోలుచుచున్నవి. గొప్ప పరిశ్రమలకల దేశము దుర్భిక్షమనలను ప్రతిఘటించి, బాగుగా ఆత్మరక్షణము గావించుకొనగలనని ఈ యుద్ధములో మనము నీతి నేర్చుకొంటిమి.

భారతదేశపారిశ్రామికాభివృద్ధి ఇండియాగా ప్రభుత్వ పైఖరివారి మాత్రమేగాక పెద్ద రాజ్యాంగముల ఆర్థిక, పారిశ్రామిక విధానముమీద గూడ ఆధారపడియుండును. కేవలము లాభమువచ్చు పరిశ్రమలను మాత్రమే యేర్పరుప ప్రయత్నింపరాదు. దేశరక్షణకు, దేశక్షేమమునకు సాధనభూతమగు పరిశ్రమల నేర్పరుపవలెను. యుద్ధానంతరం నిరుద్యోగులను వారికి పనులు కల్పింపవలసి యుండును. యుద్ధానంతరము చాలా ఖరీదుపెట్టి కొత్త యంత్రములను తెప్పించవలెనను విషయంగూడ మనము మరువరాదు. పెట్టుబడులపై నిషేధముల విధించుటచేత పారిశ్రామికాభివృద్ధికి ఆటంకము కలుగును. ఈ విషయములన్నిటిని ఆలోచించి ప్రభుత్వంవారు తగిన కార్యవిధానము నిర్ణయింపవలసి యున్నది.

దేశాభివృద్ధి ప్రధానంగా ఎంచవలెను

ఆరువు కవులు సహాయము, స్టర్లింగు నిలువలు, చెలామణి సమస్యలు మున్నగు వానినిగూర్చి మెహతాగారు చర్చించి యిన్నియు చెడకబడియున్న దేశముల ఆర్థికాభివృద్ధికి ఆటంకముగా నుండరాదని చెప్పెను.

యుద్ధానంతరము ప్రపంచ ఆర్థికవిధానము మీద పారిశ్రామికాభివృద్ధికిని తమ యెడమ కులకును ప్రోత్సాహమొసంగునట్టిదిగా నుండవలెనని బ్రిటిషువర్తకులు, పారిశ్రామికులు కాంక్షియుండిరి. ఇట్టి స్థితిలో అంతర్జాతీయ ఆర్థికవిధానములమంచి చెడ్డలను, యోగ్యతాయోగ్యతలను నిర్ణయించుటలో తమ ఆర్థిక, పారిశ్రామికాభివృద్ధిని ప్రధానముగా నెంచవలెనని భారతీయులు కోరుట సమంజసమే యగును, అని మెహతాగారు చెప్పిరి.

జాతీయ నాయకుల వదలవలెను

ఆహారపదార్థాల క్లిష్టస్థితి

కాకినాడ ట్రేడ్సుయూనియన్ కౌన్సిలు తీర్మానములు

కాకినాడ, జూను 14:—

కాకినాడలోనున్న వివిధ ట్రేడ్‌యూనియన్ సంఘముల ప్రతినిధులు కాకినాడ బ్రాంచి కమ్యూనిస్టుపార్టీ కమిటీవారిచే సమావేశపరచబడి 21 మంది గల ఒక సర్వ ట్రేడ్స్ యూనియనుకౌన్సిలు నెన్నుకొనిరి. దాని కి పి. యస్. శర్మగారిని కార్యదర్శిగాను శ్రీ చట్టి కృష్ణారావుగారిని ఆఫీసు కార్యదర్శిగాను ఎన్నుకొనిరి.

సైకౌన్సిలువారు వారిని తీర్మానములు ప్రవేశపెట్టిరి. ఒకటి మహాత్మా గాంధి, నెహ్రూ మున్నగు జాతీయనాయకులను బేషరతుగా విడుదలచేయవలసినదని; రెండవది, మద్రాసులోవలెనే యిక్కడ వర్కర్లకు కూడ స్టాండర్డ్సుక్లాత్ పరథరా చేయవలెనని; మూడవది, పౌరసరఫరాలు సక్రమముగా నిర్వర్తించుచో హెచ్చు లాభాలన్నియు తుడుచుకొని పోవుట మాత్రమే గాక, లోటును సాధారణ లాభములనుంచి భర్తీచేయవలసివచ్చునని యు మండలివారు తెలుపుచున్నారు.

బోనస్సులను కంట్రోలు చేయు పద్ధతిని మండలివారు తీవ్రముగా ఖండించుచున్నారు. కంపెనీలవారు తమ పనివారికి బోనస్సులు మాన్నసవానిని ఒకరీతిగా యిచ్చుచో, అనుమతి నిరాకరించుటకు రాబడిపన్ను అధికారికి వరకే అధికారము కలదనియు, బోనసులిచ్చు విషయమున యజమానుల స్వాతంత్ర్యము నింకను తగ్గించుట ఉచితము కాదనియు మండలివారు తెలుపుచున్నారు.

సంపాదక లేఖ:

పొన్నూరులో కిర్సనాయిలుకు ఇబ్బంది

పొన్నూరు, జూను 14:—

పొన్నూరు నిడుబ్రోలు పంచాయతీ ఏరియాలో 3870 యిండ్లు గలవు. యింటికి కనీసము యొక్కువ జనాభాగలవారికి ఎక్కువగ, తక్కువ జనాభాగలవారికి తక్కువగ చొప్పున రేషనింగు యేర్పాటుచేసినను కిర్సనాయిలు 4 సీసాల చొప్పున 2568 గ్యాలన్లు 2 సీసాలు తాకట్టుపెట్టినది. ప్రస్తుతము చిల్లరగా అమ్మకందారులు కోకువర్తకులు సాధారణ స్టోర్సు నిడుబ్రోలు పొన్నూరులకు 1140 గాలన్లనూ సప్లయి చేయుచున్నారు యిందులో సాధారణ స్టోర్సులు, గ్రామస్తులు మెంబర్లు యితర గ్రామస్తులు వుండుటనుబట్టి వారికి సప్లయి చేయవలసిన బాధ్యత వుండుటవల్ల 1140 గాలన్లలోనే పోయుదురు గాబట్టి యింకా సప్లయి తక్కువున్నది. యిందువల్ల అనేక కుటుంబముల వారికి కిర్సనాయిలు సప్లయి లేక చాలా ఇబ్బంది పడుచున్నారు. చాలామంది నీదివారు దీపము లేకుండాను కొంతమంది అన్నము తినప్పుడు వెలిగించుకొని కాలము పెళ్లబుచ్చుచు ఆలాగే యిబ్బంది పడుచున్నారు. కొంతమందికి అసలు దొరకక ఆముదపు దీపాలు పెట్టుకొనుచున్నారు. కిర్సనాయిలు ఆయా గ్రామముల జనాభానుబట్టి కోటా నిర్ణయించుచు అధికార్లు పరిస్థితులు తెలుసుకొని నిర్ణయించిన ప్రజలు యింత యిబ్బంది పడవలసరముండిరు. యికముందు అయిన అధికార్లు యిందును గురించి విచారణజరిపి సరియైన కోటా నిర్ణయించి ప్రజలకు ముఖ్యావసరమైన కిర్సనాయిలుకు యేవిధమైన యిబ్బందులు లేకుండా చేయుదురని విశ్వసించుచున్నాను. ఒకపౌరుడు.

చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికులు

రాజమండ్రి, జూను 15:—

శ్రీ డి. రమాకాంతరావుగారి అధ్యక్షతను చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామికుల సంఘ కార్యవర్గ సభ నిన్న జరిగింది. నూలుబట్ట కంట్రోలు, ధరల నిర్ణయం విషయమై ప్రస్తుతధరను గమనించి ఈ ధర నిర్ణయం చేయవలెనని సభవారు కోరిరి. మిల్లు చవుకసుడ్డపంచటానికి ఆడ్వైజరీ కమిటీలో సదరు సంఘానికి గూడా ప్రాతినిధ్య మివ్వకోరబడెను. చవకబట్ట ఉత్పత్తినే మిల్లులనుండి ప్రభుత్వం పిలేచేట్లకు నూలు కొనవలెననీ, ఇతర సంస్థలనాదరే చేనేత పారిశ్రామికులకు నూలు ఇవ్వవలెనని తీర్మానించబడెను. కంట్రోలు బోర్డు నిర్మాణంలో మిల్లులకు, చేనేతగ్రామాలలో నిష్పత్తిని పెట్టి ప్రాతినిధ్య మివ్వవలెనని సూచించబడెను.

చైనా యుద్ధం:

మిచిటాయి చైనాసేనల వశమైనది

యాంగ్సీనదిలోని లంకలో చైనాసేనల ప్రవేశము

చుంకింగు, జూను 15:—

యాంగ్సీనదితీరమున ఉన్న ఇచాంగుకు దక్షిణంగా యాంగ్సీనదిలో మధ్యగాఉన్న పిలిచో అనే లంకను చైనాసేనలు ఆక్రమించెను.

ఇంకను తూర్పుగా పోవుచున్న మరొక జపానుసేన కుంగానగరమును ఆక్రమించెను. జపానుసేనలను టోబికోవరకు వెంటాడి తరుముచున్నది. టోబికోపట్టణం యాంగ్సీ నదితీరమున ఉన్నది. కుంగానుకు దక్షిణంగా ఒకచోట నున్న జపానుసేన నలుదెసలు బంధింపబడియున్నది.

మిచిటాయి ఆక్రమణ

ఫాసీకి నైరృతిగా నున్న మిచిటాయి చైనాసేనలచే పట్టుకోబడెను. అచటనున్న జపానుసేనలో సగం రూపుమాపబడెను.

ఫాసీసమీప ప్రాంతంమీద అమెరికను విమానాలు బాంబులు వేసెను. నదిలోని జపానునౌకలపై బాంబులు పడెను. ఒక రైలు ఇంజను ధ్వంసమయ్యెను. హూనానుపరగణాలో జపానువిమానాలు నుండుకు తోసికొనిరా ప్రయత్నించెను. అమెరికనువిమానాలు ఎదిరించి ఒకజపాను విమానమును ఓడగొట్టెను.

కాంటను ప్రాంతంమీదను శాంచంగు విమానాశ్రయంమీదను అమెరికను విమానాలు బాంబులు వేసెను.

చైనాలోని అమెరికను విమానదళాధిపతి రాక

చైనాలోని అమెరికను విమానదళాధిపతియగు స్పీక్వెలుగారు ఇటీవల చుంగుకింగు జెట్టు సంభాషణల సందర్భమున అమెరికాకు వెళ్లి తిరిగి నేడు చైనాకు వచ్చిరి.

ఆస్ట్రేలియాకు శత్రుప్రమాదం తగ్గినది

ఆస్ట్రేలియా సైనికశాఖా మంత్రి ప్రకటన

బ్రిస్బేన్, జూను 15:—

ఆస్ట్రేలియా సైనికశాఖామంత్రి యగు యస్. యం. హార్డు ఆస్ట్రేలియా ఉత్తరప్రాంతములో చేయబడిన బందోబస్తులను పరిశీలించి ఇట్లు చెప్పిరి:— యుద్ధారంభము నుండి నేటివరకు గడచిన యీ మధ్యకాలంలో ఆస్ట్రేలియాకు ఇప్పుడున్నంత భద్రత ఇదివర కెన్నడూ లేదు. శత్రుప్రమాదభయం ఇప్పుడు తగ్గినంత ఇదివర కెన్నడూ తగ్గియుండలేదు. ఈశాన్యపు కోస్తాప్రాంతం గత సంవత్సరంలో బందోబస్తు చేయబడింది. సైనికకార్యవహారశాఖా సలహాదారులుకూడ భయపడనక్కర లేదనుచున్నారు.

బర్మా యుద్ధం

చిన్‌కొండలవద్ద జరిగిన పోరాటం

ఢిల్లీ, జూను 15:—

మే నెల చివరలో చిన్‌కొండలవద్ద యుద్ధం జరిగెను. అక్కడ 500 జపాను సైనికులు నష్టమైరి. ఒక పెద్ద జపానుసేనాని హతుడయ్యెను. ఆతడు మరణించిందుకై జపాను పటాలము 7 రోజులు పరితాపమును వెల్లడించెను. ఇటటి జపాను సేనను ఒక మూర్కాపటాలం చాలా సమర్థతతో ఎదిరించి పోరాడెను. ఇచట పోరాడిన జపాను సైనికులు శ్రేష్ఠులైన యోధులు. చిట్టచివరకు జపానుసేన అధికసంఖ్యాకంగా వచ్చెను. అందువల్ల మనసేన వెనుకకు మరలెను.

ఆక్యాబుపై బాంబులు

నిన్న జూను 14 తేదీ బ్రిటిషు విమానాలు ఆక్యాబు రేవుపై బాంబులువేసెను.

మాయా ద్వీపకల్పం మీదను కాలెమిహో ప్రాంతంలోను బాంబులువేయబడెను. ఒక్క శత్రువిమానం కాన్పించుటలేదు.

5 లక్షల భూరివిరాళం

అన్నామలై విశ్వవిద్యాలయానికి అలగప్పచెట్టిగారి విరాళం

త్రిచినాపల్లి, జూను 15:—

అన్నామలై విశ్వవిద్యాలయంలో పెట్రోలాజికలు విద్యను అభివృద్ధినొందించే నిమిత్తం కొచ్చిసంస్థానంలో పుడుకడులో వున్న కొచ్చి టెక్స్‌టైలు కంపెనీ యజమాని బారిష్టరు ఆర్. ఎం. అలగప్పచెట్టిగారు అన్నామలై విశ్వవిద్యాలయానికి అయిదులక్షల రూపాయలను భూరివిరాళంగా యిచ్చారు. చెట్టిగారు యీ విశ్వవిద్యాలయమును దేశోద్ధరణచిన విమ్మట నేటివరకున్న యెవరున్ను కూడా యింత పెద్ద మొత్తమును యీ విశ్వవిద్యాలయానికి విరాళంగా యిచ్చివుండలేదు.

మీరు అధికపంట కోరిన తగిన ఎరువులు అవసరము

చేరుశెనగపిండి, ఆముదపుపిండి (అన్నిరకములు) ఎముకల పొడి మావద్ద దొరకును.

కాట్రగడ్డ బ్రదర్సు, బెజవాడ.
Tel: "KATBROS" Bezwada.

సబ్బుల ధరలు హెచ్చినవి

ముడిపదార్థములయొక్క ధరలు విపరీతముగా పెరుగుటచే సబ్బుల ధరలు పెంచవలసివచ్చినది. ఈ హెచ్చు ధరలు అమలులోకి వెట్టి తద్వారప్రజలయొక్క ఖర్చు యెక్కువ చేయవలసివచ్చినందుకు లివర్ బ్రదర్సు వారు మిక్కిలి విచారించుచున్నారు ముడి పదార్థములయొక్క ధరలు కంట్రోలు చేసేవరకుగాని లేక వాటిపై విపరీత లాభములను తగ్గించేవరకుగాని సబ్బులు తయారుచేయువారు ఏమియు చేయజాలరు.

ఈ క్రింద వివరించిన ధరలు సరసమైనవనియు, ధరలుపీలగునంత తక్కువగాయుంచుటకు చేయదగిన ప్రయత్నములన్నియు చేయబడునని యు ప్రజలను నమ్మించడమైనది.

సబ్బుల సరసమైన ధరలు

31-5-43 నుంచి మరల తెలియచేయు వరకు

ఈ దిగువ నుదహరించిన ప్రఖ్యాతిగాంచిన వస్తువులకు ప్రస్తుతపు కాలమాన పరిస్థితులనుబట్టి యీక్రింద వివరించిన ధరలు రైలుచార్జీలు కలిగినటువంటివన్నీ, వర్తకపుగాని జమీందారి వస్తువులుగాని విడింపబడనటువంటి ప్రదేశములలో సరసమైనవి.

సన్‌లైటు	..	పెద్దది	..	అ. 3-6
..	..	చిన్నది	..	.. 2-3
లైఫ్‌బాయి	..	పెద్దది	..	.. 4-0
..	..	చిన్నది	..	.. 2-0
లక్సు టాయిలెట్	..	పెద్దది	..	.. 5-0
..	..	చిన్నది	..	.. 1-9
లైఫ్‌బాయి టాయిలెట్	..	పెద్దది	..	.. 5-0
లక్సు	..	పెద్దప్యాకెట్	..	రూ. 1-0
..	..	మధ్యసైజు	..	అ. 8-0
..	..	చిన్నసైజు	..	.. 4-0
విమ్	..	పెద్దది	..	.. 14-0
..	..	చిన్నది	..	.. 8-0
గాసేజస్ ఎంప్రస్ పేల్	..	కోపు	..	.. 9-0
గాసేజస్ హాపుసు వైఫన్‌ఫ్రేండు	..	కోపు	..	రూ. 1-4
గాసేజస్ పీల్ బార్	..	కోపు	..	అ. 13-0

ప్రజలయొక్క సౌకర్యార్థమై లివర్ బ్రదర్సు వారిచే ప్రకటించబడినది

L.COM 26-1091L

2 మొదలు 15 హెచ్. పి.
అవసరమైన అన్ని పనులకు
కిర్లాస్కరు
ఎలక్ట్రిక్ మోటార్లను
వాడండి

నాణ్యదనానికి
అవి ప్రథమశ్రేణి
లోనివి



KIRLOSKAR BROTHERS, Ltd. KIRLOSKARVADI.
కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్., కిర్లాస్కర్‌వాడి.
స్టాకిస్టులు:—మెస్సర్సు ప్యారీ అండ్ కంపెనీ లిమిటెడ్, మద్రాసు అండ్ బెజవాడ బ్రాంచి; మెస్సర్సు కిర్లాస్కర్ బ్రదర్సు లిమిటెడ్, బ్రాంచీ, బెంగుళూరు. మెస్సర్సు రెడ్డిఅండ్ కంపెనీ, కాడిపత్రి. మెస్సర్సు వెంగన్న చెట్టి అండ్ బ్రదర్స్, హోస్పేట.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించుచది. నాటక మనిన ఒకని జీవితమును రసమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒక ఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమందలి భారతి 45 నవలలు, 11 నాటకములు 25 కథల పుస్తకములు ఇందుకు చేరుపడినవి. సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి.